జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 65 విశాఖపట్నం శుక్రవారం 19 నవంబరు 2021 8 పేజీలు వెల : 5.00



## తిరుపతిలో చిక్కుకున్న భక్తులకు వసతి

తిరుపతి, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతిలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షం కురుస్తోంది. దీంతో తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే వారికి అన్ని విధాల సౌకర్యం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) చర్యలు చేపట్టింది. భారీ వర్షాల కారణంగా తిరుపతి లో చిక్కుకు పోయిన భక్తులకు వసతి ఏర్పాటు చేసింది. వసతి కోసం ఇబ్బందులు పడుతున్న భక్తులు తిరుపతి లోని శ్రీనివాసం, మాధవం, రెండు, మూడో సత్రాల్లో వసతి ఏర్పాటు చేశారు. మరోవైపు .. వర్షం కారణంగా శ్రీవారి దర్శనానికి రాలేని భక్తులుకు ఉపశమనం కలిగించింది ఇవాళ,రేపు,ఎల్లుండి దర్శన టిక్కెట్లు కలిగి రాలేని భక్తులు..తర్వాత రోజులలో శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని ఈఓ జవహర్ రెడ్డి తెలిపారు.

# వరద బీభత్సం

- ఎడతెరపి లేని వర్షం..
- నీట మునిగిన కాలనీలు
- వర్షపు నీటిలో ముసునూరు బాలికల గురుకుల పాఠశాల
- జలమయమైన రోడ్లు, వీధులు
- జలదిగ్గంధంలో ముసునూరు గురుకుల పాఠశాల



కావలిటౌన్, నవంబరు18: ఎడతెరపిలేని వర్షంతో కావలిలోని రోడ్లు, వీధులన్నీ జలమయమయ్యాయి. కాలనీల్లో వర్షపునీరు ఇళ్లలో చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా శివారు ప్రాంతంలోని కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పట్టణ పరిధిలోని చెరువులు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. బీకే నగర్‌లోని మట్టిరోడ్లు రొచ్చుగా మారాయి. పాపిరెడ్డి చెరువు నుంచి పారే కాలువలు ఆక్రమణలకు గురవ్వడం తో తుమ్మలపెంట రోడ్డు చెరువును తలపిస్తుంది.

జలదిగ్బంధంలో గురుకుల పాఠశాల

ముసునూరులోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో ఆందోళన చెందిన తల్లితండ్రులు పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు. పాఠశాల దారిసైతం నీళ్లతో నిండిపోవడంతో రాకపోకలు బంద్ అయ్యాయి.

త్రుటిలో తప్పిన ప్రమాదం

వైకుంఠపురం మొదటివీధిలో రాత్రి 7.30 గంటల ప్రాంతంలో భారీ వృక్షం కూలింది. ఆ సమయంలో ప్రధాన రహదారిలో ప్రజలు ఎవరూ అటు వెళ్లకపోవటంతో ప్రమాదం తప్పింది. ఈ చెట్టు కూలటంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు గురువారం వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని వేములపాళెం చప్టాపై వరదనీరు 2 అడుగుల మేరకు ప్రవహిస్తోంది. తాళమ్మగుడి సమీపంలోని పంబలేరు చప్టాపై వరదనీరు 4 అడుగుల మేర ప్రవహిస్తోంది. ఇంకా వర్షాలు కురిస్తే పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. వరద నీటిలో పంబలేరు చప్టాను దాటేందుకు కొందరు విద్యార్థులు ప్రయత్నించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు వెనుకకు వెళ్లిపోయారు. రూరల్ ఎస్‌ఐ బ్రహ్మనాయుడు పంబలేరు వద్ద రాకపోకలను నిలిపివేస్తూ చర్యలు తీసుకున్నారు.

బాలాయపలి: కైవల్యానది ఉప్పొంగడంతో మండలంలోని నిండలి బ్రిడ్జిపై ప్రవాహ ఉధృతి పెరిగింది. దీంతో నిండలి, వాఖ్యం, దగ్గవోలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తహసీల్దారు నౌషద్‌ఆహ్మద్ నిండలి బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని పరిశీలించి అటువైపు ప్రజలెవరూ వెళ్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట వీఆర్వో కృష్ణయ్య ఉన్నారు. కడగుంట వెళ్లే మార్గంలోని రామాపురం బ్రిడ్జి వద్ద ప్రజలు వరదను గమనించుకుని రాకపోకలు సాగించాలన్నారు.

దక్కిలి : కలుజులు పొర్లుతుడడం, వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గురువారం పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. తహసీల్దార్ ప్రసాద్, ఎస్‌ఐ నరసింహరావు దక్కిలిలోనే ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దక్కిలి-సంగనపల్లి, బ్రాహ్మణపల్లి డి వడ్డిపల్లి మార్గాల్లో రాకపోకలు (మిగతా 2లో..)

## 26వరకు అసెంబ్లీ



అమరావతి, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: ఒక్క రోజుకే పరిమితం అనుకున్న ఏపీ అసెంబ్లీ సమావేశాలను ఈ నెల 26వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఆరు నెలలు పూర్తవుతున్న సమయంలో ఖచ్చితంగా సమావేశం నిర్వహించాల్సి ఉంది. దీంతో..ప్రభుత్వం ఈ రోజున సమావేశం ఏర్పాటు చేసింది. ఒక్క రోజు మాత్రమే సమావేశం నిర్వహించాలని.. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయి..కొత్త సభ్యులు వచ్చిన తరువాత పూర్తి స్థాయి సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనతో ఉంది. అయితే, ప్రతిపక్ష టీడీపీ దీని పైన పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. టీడీపీ కోరింది...సీఎం ఓకే చెప్పారు 15 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం సమాధానం చెప్పలేక పారిపోతోందంటూ ఆరోపించింది. ఇక, ఈ రోజు సమావేశం ప్రారంభమైన తరువాత బద్వేలు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సుధారాణి ప్రమాణ స్వీకారం చేసారు. ఆ తరువాత ఇటీవల కాలంలో మరణించిన మాజీ శాసన సభ్యులకు సభ సంతాపం ప్రకటించింది. టీడీపీ ఇచ్చి పెట్రోలు..డీజిల్ ధరల పైన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. తరువాత బీఏసీ సమావేశమైంది. అందులో సీఎం జగన్ మంత్రులు అనిల్..కన్నబాబు..చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.

## ఏపీ శాసనమండలి చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

అమరావతి,నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ ఎన్నికకు గురువారం నోటిఫికేషన్ విడుదలైంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కొయ్యే మోషేన్ రాజు మండలి చైర్మన్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కార్యదర్శి పి. బాలకృష్ణమాచార్యులకు ఆయన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎమ్మెల్సీలు దువ్వాడా శ్రీనివాస్, బల్లి చక్రవర్తి, (మిగతా 2లో..)


# ఎక్కడా రాజీపడొద్దు..

## నిరంతరం అందుబాటులో ఉంటా: సీఎం జగన్
## వర్షాల పరిస్థితులపై సీఎం మరోమారు సమీక్ష



అమరావతి, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల కలెక్టర్లతో మరోమారు సమీక్ష నిర్వహించారు. ఈ ఉదయం ఒకసారి కలెక్టర్లతో మాట్లాడిన సీఎం, మరోమారు వారితో ఫోన్‌లో మాట్లాడారు. మొదటిరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికి ముందు మాట్లాడిన సీఎం, సమావేశం ముగిసిన తర్వాత మరోసారి వారితో వర్షాల పరిస్థితులపై సమీక్షించారు. కురుస్తున్న వర్షాలు, ప్రభావాన్ని అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్లలో, చెరువుల్లో ఎప్పటికప్పుడు నీటిమట్టాలను గమనించుకుంటూ తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో తిరుపతిలో పరిస్థితులపై చిత్తూరు కలెక్టర్‌తో సీఎం మాట్లాడారు. అవసరమైన చోట్ల వెంటనే సహాయ శిబిరాలను (మిగతా 2లో..)

# ఎక్కడున్నారో చెబితేనే కేసును విచారిస్తాం





న్యూఢిల్లీ, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: బలవంతపు వసూళ్ల కేసులో ముంబై పోలీసు మాజీ కమిషనర్ పరమ్‌బీర్ సింగ్‌కు రక్షణ కల్పించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆయన ఎక్కడ ఉన్నారనే విషయాన్ని తమకు చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఆ వివరాలు చెప్పేంత వరకు పరమ్‌బీర్ పిటిషన్‌పై విచారణ చేపట్టబోమని కోర్టు స్పష్టం చేసింది. తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ అత్యున్నత న్యాయస్థానాన్ని పరమ్‌బీర్ ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయన ఎక్కడ ఉన్నాడనే విషయాన్ని తమకు వెల్లడించాలని సుప్రీం ఆదేశించింది. 'మీరు (పరంబీర్‌ను ఉద్దేశించి) ఎక్కడ ఉన్నారు? ఈ దేశంలోనే ఉన్నారా లేదా విదేశాల్లోనా? ఏదైనా రాష్ట్రంలో ఉన్నారా? మీరు ఎక్కడ ఉన్నారో చెబితేనే ఈ కేసును విచారిస్తాం. ఈ వ్యవస్థపై మీకు నమ్మకం లోపించినట్లుగా కనిపిస్తోంది. రక్షణ ఉత్తర్వులు కోరుతున్నారు. కోర్టు రక్షణ కల్పిస్తేనే భారత్‌కు వస్తారా? మీ మైండ్‌లో ఏముందో మాకు అర్థం కావడం లేదు. మీరు ఎక్కడున్నారో చెప్పే దాకా రక్షణ కల్పించే ప్రసక్తే లేదు' అని జస్టిస్ కౌల్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను ఈనెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాగా, రూ.15 కోట్ల కోసం పరంబీర్, మరో ఐదుగురు పోలీసులు తనను బెదిరించాడని ఈ ఏడాది జూలైలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టిన ముంబై పోలీసులు.. పరమ్‌బీర్‌పై నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు. అప్పటి నుంచి ఆయన అజ్ఞాతంలో ఉంటున్నారు.



## ఎక్కడా రాజీపడొద్దు..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటుచేయాలని కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీచేశారు. సహాయ శిబిరాల్లో అన్నిరకాల వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సహాయ శిబిరాల్లో ఉన్నవారికి రూ.1,000 రూపాయల చొప్పున తక్షణ సహాయం అందించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో తిరుపతిలో సహాయక చర్యలు కోసం సంబంధిత శాఖలన్నీ వెంటనే కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. అవసరమైనంత మేరకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, వైద్య, ఆరోగ్య సిబ్బంది కూడా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకోసం తగినన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా రాజీపడాల్సిన అవసరంలేదని సీఎం స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులపై ఎప్పటికప్పుడు తనకు వివరాలు అందించాలని, ఏం కావాలన్నా వెంటనే కోరాలని, తాను నిరంతరం అందుబాటులో ఉంటానని సీఎం స్పష్టంచేశారు. సంబంధిత డిపార్ట్‌మెంట్లకు చెందిన శాఖాధిపతులు.. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిచ సాయంతో సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

## వరద బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

కొంత సేపు ఆగిపోయాయి. డక్కిలిలో చెరువు పంట కాలువ పూడిపోవడంతో వరదనీరు గ్రామంలోకి చేరింది. పొలాలన్నీ చెరువులను తలపించాయి. పంటలు సాగులో లేకపోవడంతో పంటనష్టం పెద్దగా జరగలేదని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. చెరువులు తెగే పరిస్థితులు వుంటే కొసకట్టలు తెగకొట్టి చెరువులను కాపాడుకోవాలని ఇరిగేషన్ అధికారులు రైతులకు సూచించారు.

సైదాపురం: మండల పరిధిలోని వాగులు, వంకలు పొర్లి పొంగుతున్నాయి. ఊటుకూరు వద్ద మాలేరువాగు, తురిమెర్ల గ్రామం వద్ద పిన్నేరు వాగు చప్టాలపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో సైదాపురం–పొదలకూరు మండలాల మధ్య వాహన రాకపోకలు నిలిచి పోయాయి. ఎస్ఐ ఉమాశంకర్ వాగుల వద్ద పోలీస్ పహారా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వర్షాలతో ఇబ్బంది కలిగితే తన ఫోన్ నెంబర్ 9440796345 ను సంప్రదించాలన్నారు.

## ఏపీ శాసనమండలి చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)


ప్రభాకర్ రెడ్డి ఆయన పేరును ప్రతిపాదించారు. నేడు శానస మండలి చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఇతరులెవరూ నామినేషన్ దాఖలు చేయనందున మండలి చైర్మన్‌గా కొయ్యే మోషేన్ రాజు ఎన్నికల లాంఛనం కానుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మోషేన్‌రాజు మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసే కార్యకర్తకు అత్యున్నత పదవులు ఇచ్చే గొప్ప మనసు మహానేత వైఎస్ఆర్ కుటుంబానికే ఉందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

## ఫీజులు తగ్గించాలని రోడ్డెక్కిన ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు



చీరాల(ఒంగోలు) : చీరాల యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు రోడ్డెక్కారు. అకస్మాత్తుగా పెంచిన ఫీజులు తగ్గించాలంటూ, వారు గురువారం కాలేజీ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ తమను కళాశాలలో చేర్చుకునేటప్పుడు, తమకు సంవత్సరానికి ఐదున్నర వేల రూపాయల ఫీజు అని చెప్పారని, ఇప్పుడు దాన్ని ఏకంగా పదమూడు వేల రూపాయలకు పెంచారని తెలిపారు. రెండు, మూడు సంవత్సరాల డిగ్రీ కళాశాల విద్యార్థినులయితే, పెంచిన ఫీజు కనుగుణంగా పాత బకాయిలు కూడా చెల్లించాలంటూ, ప్రిన్సిపాల్ ఒత్తిడి తెస్తున్నారని వారు వాపోయారు. ఇప్పుడు పెంచిన ఫీజు ప్రకారం మూడు సంవత్సరాలకి తాము నలభై వేల రూపాయిలు చెల్లించాల్సి ఉంటుందని, అంత డబ్బేఉంటే ప్రభుత్వ కళాశాలలో తామెందుకు చేరుతామని వారు ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఫీజులు తగ్గించాలని, పాత బకాయిలు వసూలు చేయరాదని వారు కోరారు. న్యాయం కావాలని నినదించారు.

## అనంతపురం జిల్లా నాయకుల్ని అభినందించిన సీఎం జగన్



అమరావతి: శాసనసభ సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రహదారులు, భవనాలశాఖ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికలో ఘనవిజం సాధించినందుకు మంత్రి శంకరనారాయణను, జిల్లా పార్టీ నేతలను సీఎం జగన్ అభినందించారు. కాగా, పెనుకొండ నగర పంచాయతీకి జరిగిన ఎన్నికల్లో ఓటర్లు ఏకపక్షంగా తీర్పునిచ్చారు. టీడీపీ నాయకులు అక్రమాలకు పాల్పడిన, ప్రలోభపెట్టినా ప్రజలు విజ్ఞతతో వ్యవహరించారు. ఫలితంగా 20 వార్డులున్న నగర పంచాయతీలో ఏకంగా 18 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. టీడీపీ జిల్లా నేతలంతా పెనుకొండలోనే మకాం వేసి కుట్ర రాజకీయాలు చేసినా ఆ పార్టీ రెండు స్థానాల (1,3వార్డులు)ను మాత్రమే దక్కించుకోగలిగింది.

# పి డి ఎస్ డాన్ ను బియ్యం తో సహా పట్టివేత


**పి డి ఎస్ బియ్యం డాన్ సత్యం .... అరాచకాలు**

**ప్రజలకు అక్కరలేని పి డి ఎస్ బియ్యం పై నియంత్రణ ఉండదా..?**

**అక్రమార్కుల అక్రమార్జనతో ప్రభుత్వ ఖజానాకు తూట్లు**

**రేషన్ డీలర్లు, బియ్యం పంపిణి వాహనాలు ద్వారా ప్రక్కదారి పడుతున్న వైనం**







నందిగామ, ప్రజాపాలన ప్రతినిధి : :కృష్ణాజిల్లా నందిగావు నియోజకవర్గం లోని వీర్లపాడు మండలం జయంతి గ్రామం అంటే తెలియని వారు అంటూ కృష్ణా జిల్లా లో తెలియని వారు గానీ,అధికారి గాని అంటూ ఎవరు ఉండరు. ఎందుకో తెలుసా గత దశాబ్దం కాలం నుండి ప్రభుత్వాలు ఇస్తున్న పి డి ఎస్ రేషన్ బియ్యంను అక్రమ మార్గంలో తరలించి కోట్ల రూపాయలను వెనకేసుకొని తన కంటూ ఒక చేదిరిపోని ముద్ర వేసుకున్న పి డి ఎస్ డాన్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న సత్యం అలియాస్ సత్యం గారు అలియాస్ డాన్ గా గుర్తింపు పొందిన వ్యక్తి పై కృష్ణా జిల్లా లో వందకు పైగా రేషన్ అక్రమ రవాణా కేసులు,అధిక మొత్తంలో అక్రమంగా ప్రభుత్వం బియ్యం ను నిల్వవుంచిన కేసులు ఉన్నాయి. కానీ ఇప్పటివరకు ఇతనిపై పి డి యాక్ట్ నమోదు కాకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వివరలలోకి వెళ్తే వీర్లపాడు మండలం ను కేంద్రంగా చేసుకొని సత్యం అనే అతను ప్రభుత్వం సరఫరా చేస్తున్న పి డి ఎస్ రేషన్ బియ్యంను అక్రంగా నిల్వ ఉంచి వాహనాలు ద్వారా కాకినాడ పోర్ట్ కు తరలించి అధిక మొత్తంలో సొమ్ముచేసుకుంటున్నట్టు సమాచారం. ఇతగాడి గురించి ఎవరైనా రిపోర్టర్లు పేపర్ లో ప్రచురించినా మీడియా లో చూపించినా తన అనుచరులతో అక్రమ కేసులు పెట్టించటం, లేదా దాడులు చేయించటం ఇంకా మాట వినకపోతే ఇంతే సంగతులు అని ఆ గ్రామంలోనే ప్రజలు చెప్తున్నారు అంటేనే అర్ధమవుతుంది ఇతను ఎంత క్రిమినలో. ఇతన్ని చూసి ఒక్క కృష్ణా జిల్లానే కాదు అటు తెలంగాణా సరిహద్దు కూడా కావటం వల్ల ఖమ్మం జిల్లాలో కూడా వందల్లో కేసులు ఉన్నట్టు సమాచారం ఇతను అనేక సార్లు జైలు జీవితం కూడా అనుభవించినట్టు రెండు రాష్ట్రాలలోని అధికారుల వద్దనుండి తెలిసిన సమాచారం. ఎవరైనా అధికారి ఇతను చెప్పినట్టు వినకపోతే పై అధికారులకు అధికార పార్టీ ముఖ్యనాయకులతో ఫోన్లు చేపించి బెదిరిస్తాడు అని కూడా వినిపిస్తున్న, తెలిసిన విషయమే. రెండు మూడు కేసులు ఉంటేనే షీట్ లు తెరిచి ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీస్ అధికారులకు వందల్లో కేసులు ఉన్న వ్యక్తి పై పి డి యాక్ట్ పెడతానికి ఎందుకు వెనకాడుతున్నారో తెలియని పరిస్థితి. ఇతనికి అడ్డువస్తే ఎంతటి వారు అయినా, ఎంత పెద్ద ఆఫీసర్ అయినా ఇతని అనుచరులతో అక్రమ కేసులు పెట్టించుకోని బలి పీఠం ఎక్కవలసిందే. 24 నాలుగు టన్నుల రేషన్ బియ్యం ను విజిలెన్స్ అధికారులు పట్టుకొని పట్టుమంటూ పది రోజులు అయినా కాకముందే గత రాత్రి విజయవాడ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లయ్ అధికారులు పోలీస్ అధికారుల సహకారంతో దాడులు నిర్వహించి 15 టన్నులు రేషన్ బియ్యం, ఒక లారీ, ఒక బోలిరో వాహనం ను స్వాధీనపరుచుకొని స్థానిక అధికారుల సహకారంతో కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి ఆ తరువాత సి ఎం ఆర్ కేంద్రానికి బియ్యంను తరలించనున్నట్టు సివిల్ సప్లయ్ డివిజనల్ ఏ ఎస్ ఓ లక్ష్మి నారాయణ రెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు ఈ దాడులలో పోలీస్, సివిల్ సప్లైయ్ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

**పి డి ఎస్ బియ్యం డాన్ సత్యం .... అరాచకాలు**

నందిగామ నియోజకవర్గం కేంద్రంగా వీర్లపాడు మండలం జయంతి గ్రామం లోని డాన్ సత్యం తన వ్యాపార సామ్రాజ్యం రాష్ట్రము నలుమూలల వ్యాపించింది అని చెప్పటానికి మరి కొన్ని విస్తూ పోయే నిజాలు మీ ముందుకు. వివరాలలోకి వెళ్తే కాజా సత్యం అలియాస్ పి డి ఎస్ బియ్యం డాన్ కు అడ్డువచ్చిన ఎంతటి వారు అయినా మట్టి కరిపిస్తాడు అనే విషయం అందరికి తెలుసు. ఇదే విషయం స్థానిక,జిల్లా పోలీస్ అధికారులకు తెలుసు అయినా ఏమి చేయలేని పరిస్థితి ఇతన్ని జిల్లా స్థాయిలో ఎవరైనా అధికారి విచారణ చేపట్టాలన్న, సమాచారంతో దాడులు నిర్వహించాలన్న భయం. ఇతన్ని పట్టించుకునే నాయకులు ఇతని పై శ్రద్ధ చూపే స్థానిక అధికారులు,ఈగ కూడా వాలనివ్వని మీడియా ప్రముఖులు, వెంట ఉండే అనుచరులు అబ్బో ఇంకేమి కావాలి ఈ బియ్యం డాన్ కి ఇతని జోలికి వస్తే ఎంత పెద్ద అధికారికైనా ఎస్సీ ఎస్టీ కేసులు తప్పవు ఇక విలేకరులు పరిస్థితి అయితే చెప్పనే అక్కరలేదు శత్రువు కు శత్రువే మన సత్యం కు మిత్రుడే ఎవరైనా విలేకరి డాన్ సత్యం అరాచకాలు, అక్రమ వ్యాపారాలు పై కథనం వ్రాసాడో ఇక రంగంలోకి దిగిపోతారు స్థానిక దందా బ్యాచ్ లేని పోనీ నిందలు అసత్య కథనాలు తో మనిషి అనే వాడిని మానసికంగా వేధింపులు షురూ చేస్తారు. బియ్యం డాన్ ఇచ్చే బిస్కెట్ లకు ఎగబడి మరి పత్రికా విలువలను హరిస్తూ సమాజంలో దోషులుగా నిలబడుతున్నారు. ఇటువంటి భయంకరంమైన కనపడని నేర చరిత్ర గల వ్యక్తి పై ఇన్ని వందల కేసులు ఉన్నా పి డి యాక్ట్ ఎందుకు పెట్టలేదు...? ప్రజల ఆరోగ్యం హరించే టోబాకో, పాన్ మసాలాలపై నిషేధం విధించి వ్యాపారం చేసే వాళ్ళ పై పి డి యాక్ట్ అస్త్రాన్ని ప్రయోగించే పోలీస్ అధికారులు.. పేద ప్రజల నోటికాడ బియాన్ని లాక్కునే ఇటువంటి వ్యక్తులపై అందులో నేర చరిత్ర గల ఈ బియ్యం డాన్ పై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు ఒకవేళ పైసలు ఉంటే ఎటువంటి పని అయినా చేసుకోవచ్చు అని ఏమైనా సూచనలను ఇస్తున్నారా వివరంగా చెప్తే అర్ధమవుతుంది అనేది మేధావులు వాదన. ఫైనల్ గా పైసలు ఉన్నోడు ఎటువంటి నేర చరిత్ర తో కూడిన వ్యాపారం చేసుకోవచ్చు అని తెలుస్తుందు. పి డి ఎస్ బియ్యం డాన్ వ్యవహారం చూస్తుంటే అతని మాటలు వింటుంటే జిల్లాలో ఎంతోమంది అధికారులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు. మూసుకొని ఇచ్చింది తీసుకొని పోతే మంచిగుంటది లేకపోతే ఒకటో రెండో కేసులు పెట్టి మరి పంపిస్తా పోలీస్ అధికారులలో మా వాడే ఉన్నాడు ఎక్కువ మాట్లాడితే ప్రాణాలు పైకి పోతాయి అని బెదిరించే వరుకు వచ్చాడు అంటే అంతా మన అధికారుల సెలవే. రేషన్ అక్రమ రవాణా తో ప్రభుత్వ ఖజానా కు పెద్ద గండే పడింది పడుతుంది పడుతూనే ఉంటుంది.

ప్రభుత్వం పి డి ఎస్ బియ్యం ను కేజీ కి సుమారు నలభై రూపాయలు వరుకు ఖర్చు పెట్టి మరి ప్రజలకు కేవలం ఒక్క రూపాయకే పంపిణి చేస్తుంది. కానీ ఈ అక్రమార్కుల వళ్ల పేదలకి అందవలసిన బుక్కెడు బియ్యం అందకుండా కొందరు రేషన్ డీలర్లు వీరికి బియ్యం పంపిణి చేసే మరికొందరు ప్రభుత్వ వాహనం దారులు సహకరించటంతో బియ్యం అక్రమ రవాణా పని చాలా అంటే చాలా సులువుగా అయిపోతుంది. ఇప్పుడున్న పరిస్థితి లో పోలీస్ వాళ్ళతో ఇబ్బంది లేకుండా పెద్ద కేసు అని ఏమి లేకుండా జైలు తో పెద్దగా పరిచయం ఏర్పడే పని కూడా లేకుండా స్టేషన్ కు అలా వెళ్లి ఇలా వచ్చే ఒకే ఒక్క వ్యాపారం.. ప్రభుత్వం సరఫరా చేసే పి డి ఎస్ బియ్యం వ్యాపారం ఇంకేముంది రీ సైక్లింగ్ కి రైస్ మిల్లులు రమ్మంటున్నాయి రూపాయలు తీసుకొని పొమ్మంటున్నాయి

## రియల్ మి షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కరణం బలరాం



చీరాల(ఒంగోలు) :చీరాల నియోజకవర్గం మునిసిపాలిటి పరిధి లో, కూరగాయల మార్కెట్ దగ్గర, రియల్ మీ నూతన షోరూమ్ ను, చీరాల శాసన సభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం ప్రతినిధులు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు ,మునిసిపల్ కౌన్సిలర్ ఉల్లిపాయల సుబ్బయ్య, వైసిపి నేతలు దాసరి రామకృష్ణ ప్రసాద్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, కౌన్సిల్ సభ్యులు, కో- ఆప్షన్ సభ్యులు, వార్డ్ ఇంఛార్జిలు షోరూమ్ యాజమాన్యం మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## చికెన్ తో పోటీ పడుతున్న టమాట


కర్నూలు, నవంబర్ 18,:ఆంధ్ర ప్రదేశ్ లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ముఖ్యంగా ఉల్లిపాయ, టమాటా ధరలకు సామాన్యుల కంట కన్నీరు పెట్టిస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలతో పంటలు నీట మునిగాయి. దీంతో నాన్ వెజ్ ధరలతో టమాటా , ఉల్లిపాయ ధరలు పోటీ పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లోనూ ఉండే టమాటా వైపు చూడాలంటే భయమేస్తుందని వాపోతున్నారు. గత నెల రోజులక్రితం రూ. 30 లు ఉండగా? తాజాగా రూ. 100 లకు చేరుకుంది. రిటైల్ మార్కెట్లోనే కాదు.. వ్యవసాయ మార్కెట్ లో కూడా ఎన్నడూ లేనంతగా టమాటా ధర ఆకాశాన్ని తాకుతుండడంతో ఏమి కొనాలి ఏమి తినాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో టమాటాకు పుట్టినిల్లుగా భావించే చిత్తూరు జిల్లా మదనపల్లె వ్యవసాయ మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా కిలో టమాటా ఏకంగా రూ. 100 పలికింది. దీనికి కారణం ఏపీలో కురుస్తున్న వర్షాలు అని వ్యాపారాలు చెబుతున్నారు.మదనపల్లె వ్యవసాయ మార్కెట్ నుంచి తూర్పు, ఉత్తరాంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు టమాటాలు ఎగుమతి అవుతున్నాయి. నాణ్యమైన టమాటా ధరలు కిలో రూ.6 నుంచి రూ.14 వరకు హోల్‌సేల్‌లో విక్రయించేవారు. సెప్టెంబర్ చివరిలో మార్కెట్, గత వారంలో రూ. 50–70కి చేరుకుంది. అయితే ఇప్పుడు వ్యవసాయ మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా కిలో టమాటా ఏకంగా రూ. 100 పలికింది. మరోవైపు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్‌లోనూ టమాటా ధర భారీగా ఉంది. రెండు రోజుల క్రితం ఇక్కడ కిలో టమాటా ధర రూ. 50–60 మధ్య ఉండగా.. ఇప్పుడు రూ. 100కు చేరింది. 28 కిలోలు ఉండే క్రేట్ ధర మార్కెట్‌లో గరిష్ఠంగా రూ. 2,800 పలికింది.నిన్నమొన్నటివరకూ కిలో రూ. 20 నుంచి రూ. 30 వరకూ ఉన్న కిలో కూరగాయలు వర్షాలతో ఒక్కసారిగా పెరిగిపోయాయి. కొన్ని కూరగాయల ధరలు కిలోకు వంద రూపాయలకు చేరువలో ఉన్నాయి. మరికొన్ని 50 రూపాయాలకు తక్కువ కాకుండా ఉన్నాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఓ వైపు కరోనాతో అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక పరిస్థితిలో సామాన్యులు, మధ్య తరగతివారు ఇప్పుడు పెరుగుతున్న కూరగాయల ధరలకు విలవిలలాడుతున్నారు. ఏమి కొనాలి, ఏమి తినాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయల ధరలు తగ్గేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఏడాది మేం తీవ్రంగా నష్టపోయాం. ఇప్పుడు పెరిగిన ధరలు మాకు కొంత ఊరటనిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా ఇతర రాష్ట్రాల్లో పంట తక్కువగా ఉండడంతో.. మదనపల్లె మార్కెట్‌లో టమాటాకు డిమాండ్ పెరిగింది. గత వారంలో కిలో ధర రూ.74కి చేరింది. ఇప్పుడు వందకు చేరుకుంది.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



నందిగామ నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి: డి ఎస్పి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సిఐ పి కనకా రావు మరియు ఎస్ఐ తాతాచార్యులు రామకృష్ణ వారి బృందంతో చందర్లపాడు బస్టాండ్ సమీపంలో కురుకుమల్లి పద్మ అనే గుంటూరు జిల్లా వాసిలింగా యి పాలెం తుళ్లూరు మండల మండలానికి చెందిన టువంటి ఆమె 105 మద్యం బాటిల్స్ తో ఉండగా ఆ మెను పట్టుకున్నారు తదనంతరం రిమాండ్ కు తర లించారు. మండల పరిధిలో ఇలాంటి చర్యలకు పా ల్పడిన ఎవరైనాసస్పెక్ట్ షీటు ఓపెన్ చేస్తామని ఈ సం దర్భంగా కనకారావు హెచ్చరించారు.మరియు 18 సంవత్సరాల లోపు పిల్లలకి కొన్నినియమాలను తెలు పారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలు కొన్ని ఆక ర్షణలకు గురై ప్రేమ వివాహం చేసుకుంటున్నారు.ఈ వివాహాలు చట్టరీత్యా చెల్లవు అని, ఒకవేళ ఇష్టపడి వివాహం చేసుకున్నా తర్వాత జరిగే కార్యకలాపాలు చేసిన వ్యక్తి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సిఐ కనకరావు తెలిపారు.అంతేకాకుండా 18 సంవత్సరాల లోపు పిల్లలు ద్విచ క్ర వాహనాలను విచ్చలవిడిగా రోడ్లపై నడుపుతు న్నా రని, వారికి ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు జీ వితాంతం బాధపడవలసి ఉ ంటుందన్నారు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్ల పైకి పంపించవద్దని హితవుపలికారు. అలా పంపించిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ కన కరావు తెలిపారు.

## ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిచేతుల మీదగా ఎమ్మెల్సీ బీఫామ్ అందుకున్న డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్



అమరావతి నవంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి:ఎమ్మెల్సీగా ఎన్నికైన టువంటి అరుణ్ కుమార్ ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి చేతుల మీదుగా బీఫామ్ అందుకొని నామినేషన్ కి సిద్ధపడ్డాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి కృత జ్ఞతలు తెలిపారు.అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కృష్ణాజిల్లా నుండి స్థానిక సంస్థల కోటాలో ఎ మ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన డాక్టర్ మొండితోక అరు ణ్ కుమార్ ,నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు ,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వ ర్గాల నుంచి వచ్చిన తమకు రాజకీయ జీవితాన్ని సా ధించిన గొప్ప నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మో హన్ రెడ్డి అని ,తన సోదరుడు డాక్టర్ జగన్ మోహన్ రావుకి ఎమ్మెల్యేగా ,తనకు ఎమ్మెల్సీ గా అవకాశం క ల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు ,దళిత -వె నుకబడిన వర్గాలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభు త్వ మే నని తెలిపారు.

## గంతోటి ప్రశాంతి ఘన విజయం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి: నవంబర్.18 : గన్నవరం మండలం చిన్నఆవుటవల్లి - అల్లాపురం ఎంపీటీసీ సెగ్మెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గంతోటి ప్రశాంతి ఘన విజయం సాధించింది.గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రతి రౌండ్ లో మెజార్టీతో సాధిస్తూ టీడీపీ అభ్యర్థి పై 475 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించింది .చిన్నఆవుటపల్లి సెగ్మెంట్ కు మొత్తం 3486 ఓట్లకుగాను 2474 ఓట్లు పోలయ్యాయి. వీటిలో వైసీపీకి 1450 ఓట్లు రాగా టీడీపీకి 975 ఓట్లు నోటాకీ 27 ఓట్లు రాగా 22 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి.ఘన విజయం సాధించిన గంతోటి ప్రశాంతిని వైఎస్సార్ సీపీ నాయకులు అభినందించారు.

## కార్తీకమాసం పురస్కరించుకొని శ్రీ దత్త సాయి కి ప్రత్యేక పూజలు,పేదలకు,యచకులకు అన్నదాన కార్యక్రమం

చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) పట్టణ ములోని సుబ్బయ్యతోట లో శ్రీ దత్త నాం నం అన్నదాన సమాజము మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసి యున్న శ్రీ దత్త సాయి



సన్నిధి లో కార్తీక మాసం గురువారం సందర్భముగా బాబాకి ప్రత్యేక పూజలు,సహస్ర నామార్చన పుష్పాలతో జరిగింది,అనంతరం గత 11 సంవత్సరాలుగా ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమంజరిగింది. కార్తీక గురువారం సందర్భముగా పేదలకు, యాచకులకు, అనాధలకు,108 మందికి అన్నదాన కార్యక్రమం నిరవహించారు,ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ దత్త సాయి పీఠం లో బాబా ని దర్శించి అన్నదానం చేస్తానని మనసులో అనుకుంటే కోరిన కార్యాలు సిద్దిస్తున్నాయి అని తెలిపారు.అలా నెరవేరిన వారు సహకరించటం వలన 11 సంవత్సరాల గా పేదల ఆకలి తీర్చ గల్గుతున్నామని తెలిపారు,ఈ కార్య క్రమంలో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారని తెలిపారు.

## జొన్నాడ ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థికి కైవసం



ఆలమూరు, నవంబర్18(ప్రజాపాలన ప్రతినిధి) :తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఎంతో ఉత్కంఠం రేపిన ఆలమూరు మండలం జొన్నాడ ఎంపీటీసీ ఉప ఎన్నిక జరిగిన స్థానాన్ని ఎట్టకేలకు స్వతంత్ర అభ్యర్థి కైవసం చేసుకున్నారు. జొన్నాడ ఎంపీటీసీకి మంగళవారం జరిగిన బై ఎలక్షన్లో 4909 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా, 1,812 మంది పురుషులు, 1,751 మంది మహిళలు మొత్తం 3,563 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 72.63 శాతం పోలింగ్ నమోదు అయింది. దీనికి సంబంధించి ఓట్ల లెక్కింపు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య గురువారం ఉదయం ప్రారంభమైంది. ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ “ఐ” నుండి జొన్నాడ నాగ వేంకట రాంబాబు, వైఎస్సార్ సీపీ నుండి కోమలి శ్రీను, స్వతంత్ర (మూడు ప్రధాన పార్టీలు బలపరిచిన) అభ్యర్థి మారిశెట్టి శ్రీను ఈ ముగ్గురు అభ్యర్థులు పోటీ పడ్డారు. ఎంతో ఉత్కంఠం రేపిన ఈ ఓట్ల లెక్కింపులో రౌండురౌండుకూ స్వతంత్ర అభ్యర్థి తమ సమీప అభ్యర్థిపై ఆధిక్యం కొనసాగుతూ వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థికి 28 ఓట్లు, వైఎస్సార్సీపీ అభ్యర్థికి 1473 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 1970 ఓట్లు పోలవ్వగా నోటా 28, చెల్లనివి 28 ఓట్లు ... చివరిగా స్వతంత్ర అభ్యర్థి మారిశెట్టి శ్రీను తన సమీప అభ్యర్థి కోమలి శ్రీనుపై 497 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి, (ఆర్వో) సత్యవేణు, ఆలమూరు ఎంపీడీవో జేఏ ఝాన్సీ ధ్రువీకరిస్తూ... ధ్రువీకరణ పత్రాన్ని విజేతలకు అందజేశారు. కాగా మండపేట రూరల్ సీఐ శివగణేష్, ఆలమూరు ఎస్సై శివప్రసాద్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఎంపీటీసీ విజేత అయిన శ్రీనును ఉభయ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు.

## వరి మిర్చి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



రాజుపాలెం, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు మరియ టీడీపీ రైతు నాయకులు గత ఏడాది నుంచి వరిపంట పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పడేమో అకాల వర్షాలు కురవడంతో పంట నష్టం వాటిల్లింది. పంట నెలకొరిగింది. దానికి తోడు వరి పంట సాగుకు అధిక ఖర్చు. మందులు అదికథరలు. వరిపంటకురేటు లేదు గతేడాది మిర్చి రైతులకు ధరలు కొంచెం ఊరటనివ్వడంతో ఈ ఏడాది అత్యధికంగా అధికశాతం రైతులు మిర్చి సాగు వైపు మొగ్గు చూపారని ప్రస్తుతం మిర్చిలో ముడత బొబ్బర తెగులు ,,పత్తిలో కాయ కుళ్ళుడు, మొక్కజొన్నలో కత్తెర పురుగు, ఉధృతితో రైతులు తీవ్రంగా నష్టపోయారని నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు డిమాండ్ చేశారు.స్థానిక మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంచుల మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మళ్ళీ పంటల సాగు చేసుకునేందుకు రాయితీ పై విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలన్నారు.వరి సాగుకు తప్ప ఇతర పంటలు పండిచేందుకు వీలులేని భూములు కలిగిన రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు.రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా ఉన్నాయని రైతులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వడంలో వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు.ఈ క్రాప్ చేయాలంటే భూమి వెబ్ ల్యాండ్ లో ఉండాలనే నిబంధనలు పెట్టడంతో ఈ క్రాప్ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు.వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు కాగితాల పై లెక్కలు చూపడం కాకుండా క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలించి ఎటువంటి నిబంధనలు లేకుండా పార్టీలకతీతంగా పంట నష్టం పై అంచనా తయారు చేయాలని నష్టం వాటిల్లిన వరికి 40 వేలు. మిర్చికి రూ.1లక్ష పత్తి మొక్కజొన్నకు రూ.35 నుండి 40.వేలు వరకు తక్షణ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో టిడిపి ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.రైతులను ఆదుకోవాలని కోరారు ఇట్లు మీ అంచుల నరసింహారావు రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు

## ఆత్మగౌరవం, ఆదాయం, అధికారం లభించాలంటే బహుజన రాజ్యాధికారమే లక్ష్యం కావాలి :ఆంధ్ర బహుజన ప్రజావేదిక



నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక బహుజన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన “కుల, మత, దోపిడీ, కబ్జా, దౌర్జన్యదారుల పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాష్ట్రస్థాయి రాజకీయ విస్తృత సమావేశం” నందు కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం, బొమ్మారెడ్డిపల్లె గ్రామానికి చెందిన బిటెక్ విద్యార్థిని దళిత మాదిగ అరుణను, ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, పడమట లక్ష్మీపురం గ్రామానికి చెందిన కమ్మ వెంకటేష్ స్నేహం పేరుతో నమ్మించి, అతికిరాతకంగా వేదించి ప్రాణాలు తీసినాడు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యఅతిథి రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ బహుజనులకు ఆత్మగౌరవం, ఆదాయం, అధికారం లభించాలంటే బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకం కావాలి. ఎందుకంటే చట్టసభల్లో రెండు లేక మూడు కులాలవారే తమ తోటి కులాల వారి హక్కుల్ని దోపిడీ చేస్తూ ఎక్కువ సీట్లను కలిగి ఉ న్నారు. వీరు ఎక్కువ మంది ఉండడంవల్లే దోపిడిదారులుగా మారుతున్నారు. తమ కులపోళ్ళకే ఉద్యోగాలలోను, వ్యాపారాలలోను ప్రోత్సహిస్తున్నారు. తమవాళ్ళకే కాంట్రాక్టులు, గనులు దోచిపెడుతున్నారు. అధికారుల్ని, ఉ ద్యోగుల్ని, జర్నలిస్టుల్ని బెదిరించి తమ పనులు చేయించుకుంటున్నారు. కనుక జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు, అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తే పైకనబరిచిన అవినీతి తగ్గిపోతుంది. ఆ కులాల దోపిడీకి అడ్డుకట్ట పడుతుంది. అలాగే మిగతా కులాల వారందరికి విద్య, ఉద్యోగ, వ్యాపారాలలో సమాన అవకాశాలు లభిస్తాయి. దీని ద్వారా ఆత్మగౌరవం, ఆదాయం, అధికారం లభిస్తాయి. కనుక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అభ్యుదయ భావాలు ఉన్నవారు అందరం ఏకమౌదామని పిలుపునిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర బహుజన ప్రజావేదిక. సభ్యులు విరివిగా పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి తో ఎమ్మెల్యే రామి రెడ్డి



కావలి, నవంబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి :ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఉ న్నారు. ఆయనతో కావలి సమస్యలు గురించి ఇచ్చిన పేపర్లు ను సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిశీలించారు. కావలి వాణి ని అసెంబ్లీ లో వినిపించాలని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



కొత్తపేట, నవంబర్ 18(ప్రజాపాలన ప్రతినిధి): కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం లోని వాడపాలెం కాపు కళ్యాణ మండపం వద్ద నాటు సారా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కొత్తపేట ఎస్.ఐ వి.మణి కుమార్ అతని సిబ్బంది దాడి చేసి చోడపనీడి సూర్య చంద్ర నాగరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## ఘనంగా హోమములు మరియు అఘోర భస్మ పూజ



సత్తెనపల్లి, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ శ్రీ శ్రీ పూజ్య హిమాలయ గురుదేవులు ఆశీస్సులతో శాంతి ఆశ్రమం ట్రస్ట్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో శరభయ్య గుప్తా హిందూ హైస్కూల్ లో మహా మృత్యుంజయ హోమం మరియు అఘోర భస్మ పూజ కనుల పండువగా జరిగింది.గణపతి, లక్ష్మీ గణపతి ట, రుద్ర, నవగ్రహ, చండీహోమము, మృత్యుంజయ హోమములు 9 హోమ గుండాలు తో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చల్లంచర్ల లక్ష్మి తులసిసాంబశివరావు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఆదినారాయణ, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు మన్నెం నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర మహిళ ఫైనాన్స్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గీత హసింతీ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాయపాటి పురుషోత్తం, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పొట్ల ఆంజనేయులు, రిటైర్డ్ తెలుగు పండిట్ మంచిగట్టి వెంకటేశ్వరావు, చెరుకూరు వెంకట్రావు, కోంద్రు హనుమంతరావు,గంద్రు శ్రీనివాసరావు, కొంద్రు వెంకటరావు, చింతపల్లి సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, పాతూరి పున్నయ్య, సతీష్, వెంకటేష్,కోండవీటి శ్రీనివాసరావు, కంబాల ఆనంద్,కొండవీటి అంతయ్య,బత్తువెంకటేశ్వర్లు,తిరుపతిరావు, పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారుల అవగాహనా సదస్సు



పులివెందుల,ప్రజాపాలన ప్రతినిధి : లింగాల మండల పరిషత్ డెవలప్మెంట్ సభ భవన్ నందు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం విధివిధానాలపైన పులివెందుల నియోజకవర్గ స్పెషలాఫీసర్ శ్రీ మధుసూదన్ రెడ్డి మండల స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఓ టి ఎస్ విధానంలో గతంలో గృహాల పైన ఉన్న రుణ మొత్తాలను రద్దు చేయుటకు ఓటీస్ ద్వారా 10000 రూపాయలు చెల్లించాలని సూచించారు. మండల స్థాయి అన్ని శాఖల అధికారులను గ్రామ సచివాలయ లకు ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని జగనన్న సంపూర్ణ గృహ పథకం విధివిధానాలను గ్రామస్థాయిలో చర్చించి ప్రజలకు అవగాహన కల్పించి వారి గృహాన్ని క్రమబద్ధీకరించు కోవాలని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి మండల తహసీల్దార్ శేషారెడ్డి మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి సురేంద్రనాథ్ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 19, నవంబరు 2021


## ఇది కనపడని కరెన్సీ బూమ్!

లాటరీ తగులుతుందంటే కాదనడం కష్టమే! ఆర్థికసేవల్లో టెక్నాలజీని అంతర్భాగం చేసుకొనే 'ఫిన్‌టెక్' సంస్థలు పుట్టగొడుగుల్లా వెలుస్తూ, బిట్‌కాయిన్, క్రిప్టో కరెన్సీలతో కనివిని ఎరుగని రాబడి వస్తుందంటే సగటు భారతీయుడు మోజు పడకుండా ఉంటాడా? అందుకే, 2020లో 92.3 కోట్ల డాలర్లున్న భారతీయ క్రిప్టో పెట్టుబడులు 2021లో 660 కోట్ల డాలర్లకు చేరి, బ్రిటన్‌ను సైతం దాటేశాయి. ఇది ఒకింత ఆశ్చర్యకరం. మరింత ఆందోళనకరం. ఆర్థిక వ్యవస్థను అస్థిరపరచే ప్రమాదం క్రిప్టోలతో ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) మొత్తుకుంటోంది. మరోపక్క ఈ కంటికి కనపడని డిజిటల్ ఆస్తుల్లో పెట్టుబడి పెట్టి, కొద్దిరోజుల్లోనే కోట్లు గడించవచ్చని ఆశపడుతున్న అమాయకుల్ని కాపాడడం ప్రభుత్వ బాధ్యత. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొనే శనివారం ప్రధాన మంత్రి మోదీ, సోమవారం పార్లమెంటరీ స్థాయీ సంఘ సభ్యులు చర్చలు జరిపారు. వీటన్నిటి క్రోడీకరణగా రానున్న పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో క్రిప్టో కరెన్సీపై చట్టం తేవాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ప్రపంచ వ్యాప్త క్రిప్టో విజృంభణ ధోరణిని భారత్ ఒక్కటీ ఎలా నియంత్రించగలదన్నది ప్రశ్న. మొన్న సెప్టెంబర్‌లో ఎల్‌సాల్వడార్‌లా క్రిప్టోను కరెన్సీగా అంగీకరించాలా, లేక చైనాలా పూర్తిగా నిషేధించాలా అంటే తేల్చి చెప్పడం కష్టమే. నిజానికి, 2013 నుంచి మనదేశంలో క్రిప్టో చర్చనీయాంశమే. 2017లో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు, 2018లో క్రిప్టోపై ఆర్బీఐ నిషేధం, 2020 మార్చిలో నిషేధాన్ని సుప్రీమ్ కోర్టు కొట్టేయడం అంతా చరిత్ర. ఆపైన కరోనా కాలంలో భారత్‌లో బంగారాన్ని మించిన పెట్టుబడి మార్గంగా క్రిప్టో అవతరించింది. పన్నెండేళ్ళ క్రితం జరిగిన ఓ కొత్త ఆవిష్కరణ ప్రపంచాన్ని చుట్టేసిందంటే ఆశ్చర్యమే. 2009లో 'బిట్‌కాయిన్' పేరుతో క్రిప్టో కరెన్సీ విధానం మొదలైతే, ఇప్పుడు ఎథీరియమ్, రిపుల్, డోజ్‌కాయిన్ ఇలా 10 వేల క్రిప్టో కరెన్సీలున్నాయి. క్రిప్టోగ్రఫీ, కరెన్సీల కలగలుపుగా కొత్త సృష్టి క్రిప్టో కరెన్సీ. మామూలు మాటల్లో క్రిప్టోకరెన్సీ అంటే ఎలక్ట్రానిక్ చెల్లింపు నెట్‌వర్క్. నెట్‌వర్క్‌లోని కంప్యూటర్ల లాంటివి లావాదేవీలను సరిచూసి, ధ్రువీకరిస్తాయి. హద్దుల్ని చెరిపేస్తూ, ప్రపంచమంతటా విస్తరించిన ప్రభుత్వేతర ఆన్‌లైన్ కమ్యూనిటీలు ఈ కరెన్సీలను సృష్టించి, నడుపుతుంటాయి. ప్రస్తుతం ప్రపంచంలో 3 లక్షల కోట్ల డాలర్ల విలువైన క్రిప్టో కరెన్సీలు చలామణీలో ఉన్నాయి. అత్యధికంగా భారత్‌లోనే 10 కోట్ల మందికి పైగా యూజర్లున్నారు. అందుకే, జాతీయ కరెన్సీలకు క్రిప్టోలు పోటీగా అవతరిస్తాయా అన్న చర్చ. క్రిప్టోల ప్రాచుర్యానికి కారణం దాని ప్రత్యేకతలు. సాధారణ బ్యాంకుల్లో లాగా కాక, ఇక్కడ లావాదేవీల ధ్రువీకరణ పని ఇంటర్నెట్‌తో వికేంద్రీకృతంగా సాగుతుంది గనక యూజర్ ఛార్జీలు ఉండవు. ప్రపంచంలో ఎక్కడికైనా ఇప్పుడున్న చెల్లింపు వ్యవస్థల కన్నా చౌకగా, వేగంగా చెల్లింపులు జరిపేయచ్చు. దీనికి వాడే 'బ్లాక్‌చెయిన్' విధానంలో రికార్డులను తారుమారు చేయడం అసాధ్యం. అత్యంత సురక్షితం. విశ్వవ్యాప్త కరెన్సీల్లో లోపాలూ ఉన్నాయి. కంప్యూటర్లు, వ్యాలెట్ల లాంటివి అవసరం కాబట్టి, సాంకేతికంగా పట్టున్నవారికే తప్ప అత్యధికులైన సామాన్యులకు ఈ క్రిప్టో కరెన్సీలు దూరమే. ఇక, వర్చ్యువల్ కరెన్సీలో మదుపరులెవరో ఎవరికీ తెలీదు గనక డ్రగ్స్, అంతర్జాతీయ హవాలాకు ఇది మంచి వాటం. తీవ్రవాదానికీ ఈ డిజిటల్ ఆస్తులు అండగా మారే ముప్పుంది. దేశంలో ద్రవ్యవిధానానికి మార్గదర్శనం చేసే కేంద్రీయ బ్యాంకులేవీ వీటిని నియంత్రించలేవు. కాబట్టి, ఈ కరెన్సీ కాని కరెన్సీకీ, రకరకాల క్రిప్టో కరెన్సీల నిర్వాహకులకీ అడ్డూ ఆపూ ఉండదు. మరోపక్క 5 వేల బిట్‌కాయిన్స్‌ను నిందితుడు కొట్టేసిన కర్ణాటకలోని బిట్‌కాయిన్ కుంభకోణం లాంటివి ఇప్పటికే జనాన్ని భయపెడుతున్నాయి. అయినా సరే, మన దేశంలో సాంప్రదాయిక స్టాక్ మార్కెట్‌లో కన్నా 5 రెట్లు ఎక్కువ మంది క్రిప్టోలో పెట్టుబడులు పెట్టారన్నది విస్తుపోయే వాస్తవం. వారిలో 15 శాతం మంది స్త్రీలే. ఎక్కువగా 18 నుంచి 35 – 40 లోపు వాళ్ళే. లెక్కిస్తే భారతీయ క్రిప్టో యూజర్ సగటు వయసు పట్టుమని పాతికేళ్ళే. యువతరం, అందులోనూ ఎక్కువగా దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి పట్నవాసులు క్రిప్టో మోజులో పడుతున్నారు. సినీతారలు సైతం క్రిప్టోలకు ప్రచారకర్తలవుతున్నారు. అమితాబ్, కమలహాసన్, సల్మాన్ ఖాన్ తదితరులు ఒకరకం క్రిప్టో ఆస్తులైన 'నాన్‌ఫంగిబుల్ టోకెన్' (ఎన్‌ఎఫ్‌టి)లతో తమ బ్రాండ్లను సొమ్ము చేసుకొనే పనిలో పడ్డారు. ఒకప్పటి స్టాక్‌మార్కెట్, డాట్‌కామ్ విజృంభణల ఫక్కీలో ఇప్పుడీ క్రిప్టో బూమ్ వచ్చింది. ఇది నిజంగా బూమా? లేక వట్టి బుడగేనా? ఆర్బీఐ నో అంటున్నా, ఈ కొత్త విశ్వవ్యాప్త కరెన్సీ ధోరణిని కట్టగట్టి కాదనలేం. నిషేధించలేం. అలాగని కొత్త కుంపటిని యథాతథంగా నెత్తికెత్తుకోలేం. అందుకే, గత ఫిబ్రవరిలో నిషేధ చట్టం తేవాలనుకున్నా, ఇప్పుడు కొన్ని నియంత్రణలతో క్రిప్టోను స్వాగతించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్టుంది. క్రిప్టో సమస్యల్ని అధిగమించాలంటే, కేంద్రీయ బ్యాంకులే డిజిటల్ కరెన్సీలను జారీ చేయడం ఓ మార్గం. కానీ, ద్రవ్యసృష్టిలో, చెల్లింపు వ్యవస్థల్లో ప్రభుత్వ పాత్ర లేకుండా చేయాలన్న క్రిప్టో కరెన్సీ ఆవిర్భావ ఆలోచనకే అది విరుద్ధం. ఇంతకాలం బ్యాంకులు, బీమాలు, బంగారమంటూ దేశంలోనే పెట్టుబడులుండేవి. ఇప్పుడీ క్రిప్టో పెట్టుబడులతో డబ్బు దేశం దాటే ప్రమాదం ఉంది. దేశభద్రత, ఆర్థిక సుస్థిరత, ఆశపడే సామాన్యప్రజల ప్రయోజనాల సంరక్షణే ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యం. భవిష్యత్ టెక్నాలజీని కాదనకుండానే, భారీ సంక్షోభాన్ని నివారించడమెట్లా? ఇది సర్కారు వారి మిలియన్ డాలర్ల క్రిప్టో ప్రశ్న!

## ఆ 'అధికరణం' ఇక్కడ రద్దయిందా?




ఒక పుస్తకావిష్కరణ సభ ముందు రోజు ఆ పుస్తకం అచ్చయిన ప్రింటింగ్ ప్రెస్ మీద దాడి చేసి ఆ పుస్తకాలన్నీ జప్తు చేయడం, ప్రింటింగ్ ప్రెస్ యజమానుల మీద కేసు నమోదు చేయడం, సభ జరగవలసి ఉండిన హాలు యాజమాన్యం మీద ఒత్తిడి తెచ్చి సభ జరగకుండా చూడడం, సభకు అనుమతి లేదని చెప్పడం పైకి చూడడానికి పోలీసు చర్యలు, ఒకానొక ప్రభుత్వ శాఖ చర్యలు కావచ్చు. లేదా, పాలకుల ప్రత్యక్ష, పరోక్ష ఆదేశాలు కావచ్చు. కాని ఆధునిక ప్రజాస్వామిక పాలన అని చెప్పుకునే చోట, ఒకానొక ప్రభుత్వ శాఖో, పాలకులో తీసుకునే చర్య ఏదైనా ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, చట్టబద్ధ పాలనకు లోబడి ఉండాలి. ఆ పనులన్నీ శాంతిభద్రతల కోసమే చేశామనే కారణం చెప్పినా, అవి సందేహానికి తావు లేని విధంగా ప్రజాస్వామిక సంప్రదాయాల ప్రకారమే, చట్టం నిర్దేశించిన పద్ధతి ప్రకారమే జరిగేట్టు చూడవలసిన, చూపుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. కాని నవంబర్ 12న హైదరాబాద్‌లో నవ్య ప్రింటర్స్ మీద జరిగిన దాడి, 'సాయుధ శాంతి స్వప్నం' అనే పుస్తకం అచ్చయిన, అచ్చవుతున్న కాపీల జప్తు, ప్రెస్ కంప్యూటర్లలోని హార్డ్ డిస్కులు జప్తు చేసి ఆ ప్రెస్ వ్యాపారానికి ఆటంకాలు సృష్టించడం, ప్రెస్ యజమాని మీద, ఆయన భార్య మీద తెలంగాణ ప్రజా భద్రతా చట్టం కింద కేసు పెట్టడం, నవంబర్ 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగవలసిన పుస్తకావిష్కరణను అనుమతించడం లేదని నిర్వాహకులకు చెప్పడం, జరగనివ్వవద్దని హాలు యాజమాన్యం మీద ఒత్తిడి తేవడం మొదలైన చర్యలన్నీ స్పష్టంగా రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక, ప్రాథమిక హక్కుల ఉల్లంఘనలే. ఇది కేవలం ఆ పుస్తక ప్రచురణకర్తలకో, ప్రింటింగ్ ప్రెస్‌కో మాత్రమే సంబంధించిన విషయం కాదు. ఈ పనులు చేసిన తెలంగాణ పోలీసు శాఖ, అందుకుగాను ఆ శాఖను ఆదేశించిన ప్రభుత్వం చట్టబద్ధ, ప్రజాస్వామిక పాలన నిర్వహించదలచుకున్నాయా లేదా, తెలంగాణలో రాజ్యాంగ అధికరణం 19 (1)లో హామీ ఇచ్చిన 'భావప్రకటనా స్వేచ్ఛ', 'నిరాయుధంగా సమావేశమయ్యే స్వేచ్ఛ', 'ఇష్టం వచ్చిన వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ'లు అమలవుతున్నాయా లేదా అనే విశాలమైన ప్రశ్నలకు సంబంధించినవి. అంటే మొత్తంగా సమాజ జీవనానికి, ప్రజాస్వామ్యానికి సంబంధించినవి. ఇక్కడ రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన మూడు అంశాలున్నాయి. అవి ఒకటి, ఒక పుస్తకాన్ని, రచనను విడుదల కాకముందే అడ్డుకోవడం. రెండు, ఒక సమావేశాన్ని, అందులోనూ ఒక ఆవరణ లోపల జరిగే సమావేశాన్ని అడ్డుకుని, రద్దు చేయించడం. మూడు, తమ వ్యాపారంలో భాగంగా ఒక పుస్తకాన్ని అచ్చు వేసినందుకు ప్రింటింగ్ ప్రెస్ మీద చర్యలు తీసుకోవడం. ఒక రచన, పుస్తక ప్రచురణ రాజ్యాంగ అధికరణం 19 (1)(ఎ) హామీ ఇచ్చిన భావప్రకటనా స్వేచ్ఛలో భాగం. అయితే ఆ రచన, పుస్తకం వెలువడిన తర్వాత, దానిలో అభ్యంతరకరమైన అంశాలున్నాయనుకుంటే, ఆ కారణాలు చూపుతూ గెజిట్ ప్రకటన ద్వారా నిషేధం విధించడానికి ప్రభుత్వానికి అధికారం ఉంది. గత ఐదు దశాబ్దాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ విధంగా దాదాపు డజను పుస్తకాలను, అంతే సంఖ్యలో పత్రికల సంచికలను నిషేధించింది. వాటిలో కొన్ని నిషేధాలను ప్రచురణకర్తలు న్యాయస్థానాల్లో సవాల్ చేశారు. న్యాయస్థానాలు కొన్ని నిషేధాలను సమర్థించాయి, మరి కొన్ని నిషేధాలను కొట్టివేశాయి. ఒక పుస్తకం మీదనైతే 1986లో నిషేధం విధించిన ప్రభుత్వమే 1990లో నిషేధం ఉపసంహరించుకుంది. భావప్రకటనా స్వేచ్ఛకు విరుద్ధమైనదైనా అది చట్టబద్ధమైన ప్రవర్తనా పద్ధతి. కాని పుస్తకం ఇంకా వెలువడకముందే, దానిలో ఏమున్నదో సంపాదకులకు, ప్రచురణ కర్తలకు తప్ప మరెవరికీ తెలియకముందే, దానిలో అభ్యంతరకరమైన అంశాలు ఉన్నాయని ఊహించి ఆ పుస్తకం విడుదలను ముందస్తుగా అడ్డుకోవడం ఎంతటి దారుణ నియంతృత్వ పాలనలో కూడా జరగని పని. రష్యాలో పందొమ్మిదో శతాబ్ది చివరిలో జార్ చక్రవర్తుల పాలనలో అటువంటి ముందస్తు సెన్సార్‌షిప్ ఉండేది. ప్రతి పుస్తకమూ అచ్చుకు ముందే పోలీసులు చదివి ఆమోదించవలసి ఉండేది. కాని అది రాచరికం. ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో ఎక్కడా పుస్తకాల మీద ముందస్తు సెన్సార్‌షిప్ లేదు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ చీకటిరోజుల్లో వార్తాపత్రికల మీద అటువంటి ప్రి-సెన్సార్‌షిప్ అమలయింది గాని, అది కూడా ఒకరకంగా చట్టబద్ధంగానే జరిగింది. ఎమర్జెన్సీలో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేయవచ్చనే కారణంతో ప్రి-సెన్సార్‌షిప్ అమలయింది. తెలంగాణ ప్రభుత్వం జార్ చక్రవర్తి కాలంలోనో, ఎమర్జెన్సీ కాలంలోనో ఉన్నానని భ్రమ పడుతున్నదేమో తెలియదు. ఇక సమావేశం పెట్టుకునే హక్కుకు అధికరణం 19 (1)(బి) హామీ ఇచ్చింది. అటువంటి సభలు, సమావేశాల మీద 19 (3) ప్రకారం 'సహేతుకమైన ఆంక్షలు విధించడానికి' మాత్రమే ప్రభుత్వానికి అధికారం ఉంది గాని ఆ హక్కును పూర్తిగా కొల్లగొట్టి సభను రద్దు చెయ్యడానికి, అనుమతి నిరాకరించడానికి అధికారం లేదు. అసలు ఒక సభకు, సమావేశానికి అనుమతి కోరవలసిన అవసరమే లేదు. ఆ సభ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం, మైకుల వల్ల పరిసర ప్రజలకు ఇబ్బంది కలుగుతాయనుకుంటే, ఆ ఇబ్బందులను నియంత్రించడం కోసం పోలీసులకు సమాచారం ఇవ్వడం మాత్రమే నిర్వాహకుల బాధ్యత. అది బహిరంగ ప్రదేశాలలో జరిగే సమావేశాలకు మాత్రమే. ప్రాంగణం లోపల, హాలు లోపల జరిగే సభలకు అనుమతి కోరనవసరమూ లేదు, సమాచారం ఇవ్వవలసిన అవసరమూ లేదు. కాని నానాటికీ పెరిగిపోతున్న పోలీసురాజ్యం తనకు లేని 'అనుమతి అధికారం' కైవసం చేసుకుంది. హాలు యజమానులను బెదిరించి, హాలుకు అడ్డంగా నిలబడి సభకు వస్తున్నవారిని అరెస్టు చేసి ప్రాంగణం లోపలి సభలను కూడ కష్టసాధ్యం చేసింది. నవంబర్ 14 పుస్తకావిష్కరణ సభ విషయంలో జరిగినదిదే. అది చట్టవ్యతిరేకం, రాజ్యాంగ వ్యతిరేకం. మితిమీరిన అధికారం. పుస్తకంలో ఏమున్నదో తెలియకుండానే దాన్ని జప్తు చేసుకుని, అది అచ్చువేసిన వ్యాపార సంస్థ యాజమానుల మీద కేసు పెట్టడం అధికరణం 19 (1)(జి) ఇచ్చిన వ్యాపార స్వేచ్ఛను కాలరాయడమే. నేరస్థుడికైనా సరే చికిత్స చేసే వైద్యుడి మీద నేరారోపణ చేయడం కుదరదు. అలాగే వ్యాపారంగా నడుపుకునే ప్రింటింగ్ ప్రెస్‌కు ఎవరు వచ్చినా అచ్చువేసిపెట్టే యాజమానుల మీద కేసు పెట్టడం కూడా కూడని పని. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వచ్చిన తర్వాత చాల ప్రింటింగ్ ప్రెస్సులలో తాము అచ్చువేస్తున్న పుస్తకపు భాష, విషయం తెలియకుండానే అచ్చుపనులు జరుగుతున్నాయి. ఆ పుస్తకంలో ఉన్నాయనుకునే అంశాలకు ఆ ప్రెస్ యజమానులను బాధ్యులను చేయడం అసంగతం, అర్థరహితం, హాస్యాస్పదం. ఇంతకూ ఇప్పుడు పోలీసులు జప్తు చేసిన పుస్తకంలో ఏమి ఉంది? అది ప్రచురణకర్త రామకృష్ణ సహచరి శిరీషకూ, పోలీసులకూ తప్ప మరెవరికీ తెలియదు. రామకృష్ణ జీవితచరిత్ర అని ప్రచారం జరిగింది. అది నిజం కాదని, ఆ పుస్తకం రామకృష్ణ మీద వచ్చిన రచనల, రామకృష్ణ రచనల సంకలనం అని నవంబర్ 15న జరిగిన పత్రికా సమావేశంలో శిరీష చెప్పారు. అందులో రామకృష్ణ మరణానంతరం స్పందనగా వచ్చిన పాటలు, కవితలు, వ్యాసాలు, సంతాప ప్రకటనలు, శిరీష ఇంటర్వ్యూలు ఉన్నాయట. వాటితోపాటు ప్రభుత్వానికీ విప్లవోద్యమ నాయకులకూ జరిగిన చర్చల సందర్భంలో రామకృష్ణ రాసిన వ్యాసాలు, ఇచ్చిన ఇంటర్వ్యూలు కూడా ఉన్నాయట. ఆ రచనలన్నీ ఇదివరకే పత్రికల్లో, టివి ఛానళ్లలో, సోషల్ మీడియాలో వెలువడినవే. 2004 అక్టోబర్‌లో చర్చల సందర్భంగా రామకృష్ణ పదిరోజుల పాటు మంజీర గెస్ట్‌హౌజ్‌లో ఉన్నప్పుడు ఆయనను ఎంతో మంది కలిశారు. ఎందరో విలేఖరులు ఆయనను ఇంటర్వ్యూ చేశారు. ఆయన వ్యాసాలు ఎన్నో పత్రికల్లో అచ్చయ్యాయి. ఆ రోజుల్లో ఆయన ఎంతోమంది తెలుగు ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. బహుశా అందువల్లనే ఆయన మరణవార్త వినగానే పత్రికల్లో, సోషల్ మీడియాలో స్పందన వచ్చింది. అలా ఇప్పటికే అచ్చయిన, వెలుగుచూసిన రచనలను సంకలనంగా ప్రచురించడం ఎందువల్ల నేరమయిందో తెలంగాణ ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన, విశ్వసనీయమైన జవాబు చెప్పవలసే ఉంది. అది ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వానికి ప్రజల హక్కులను కొల్లగొట్టే అధికారం లేదు. ప్రజలు చేసిన తప్పులను, నేరాలను విచారించడానికి భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి ఉన్నాయి గాని, ప్రజల పేరు మీద ప్రభుత్వం చేసే తప్పులను, నేరాలను విచారించే ప్రక్రియ ఏమీ లేదు గనుక ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీగా ఉండవలసి ఉంటుంది. అది రాజ్యాంగం పట్ల బాధ్యత, ప్రజల పట్ల బాధ్యత.

## అది బీజేపీ గెలుపు కానే కాదు

తెలంగాణ రాష్ట్ర సమితి ఓటమిలోనే కాంగ్రెస్ గెలుపు ఉందని హుజూరాబాద్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భావించారు. ఎంతగా అధికార దుర్వినియోగం జరిగినా, ప్రజాకర్షక పథకాలు ఎన్ని పెట్టినా, విచ్చలవిడిగా డబ్బులు పంచినా, మద్యం ఏరులై పారించినా రానున్న శాసనసభ ఎన్నికలలో టీఆర్‌ఎస్‌ను, కేసీఆర్‌ను మట్టి కరిపిస్తామనే సందేశాన్ని తెలంగాణ ప్రజలు ఇచ్చారు. ఈటల రాజేందర్ బీజేపీ అభ్యర్థి అయినప్పటికీ ఆయన్ని ఒక వ్యక్తిగా గౌరవించి, గెలిపించాలని హుజూరాబాద్ ఓటర్లు నిర్ణయం తీసుకున్నారు. రాజేందర్ విజయం సాధించారు. అయితే అది బీజేపీ గెలుపు ఎంత మాత్రమూ కాదు. కాంగ్రెస్‌కు ఓట్లు పెరిగితే రాజేందర్‌కు ఓట్లు తగ్గుతాయి కదా. తత్కారణంగా ఓట్లలో చీలిక వచ్చి, తెలంగాణ రాష్ట్ర సమితి ఎక్కడ గెలుస్తుందో అనే భయం కూడా హుజూరాబాద్ ఉపఎన్నిక సందర్భంగా కేసీఆర్‌ను వ్యతిరేకిస్తున్న ప్రజలు, ఓటర్లలో వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌కు రాజేందర్ మొదటి నుంచీ సన్నిహిత సహచరుడు. రాష్ట్రావిర్భావం తరువాత కేసీఆర్ మంత్రివర్గంలో రాజేందర్ రెండుసార్లు కీలక శాఖలు నిర్వహించారు. అయితే ఎలాంటి సహేతుక కారణాలు లేకుండా రాజేందర్‌ను మంత్రి వర్గం నుంచి అవమానకరంగా గెంటి వేయడాన్ని హుజూరాబాద్ ప్రజలు సహించలేక పోయారు. ఉద్యమ సహచరుడిని కేసీఆర్ అవమానించారని వారు ఆగ్రహించారు. రాజేందర్ తమలో ఒకరిగా మమేకమవడం వారికి నచ్చింది. ఇవన్నీ వ్యక్తిగతంగా రాజేందర్‌కు కలిసి వచ్చాయి. వివిధ సామాజిక సమీకరణాలు ఆయనకు సానుకూలంగా పరిణమించాయి. హుజూరాబాద్ ఉపఎన్నిక ఫలితం నిస్సందేహంగా రాజేందర్ వ్యక్తిగత విజయం. ఆ గెలుపును తమ విజయంగా బీజేపీ బలంగా భావించడం సరి కాదు. హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన పద్ధతిని ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా విశ్లేషిస్తున్నారు. కాంగ్రెస్‌ను బలహీనమైనదిగా చిత్రించాలని, ప్రజల ముందు ఆ పార్టీని చులకనగా నిలబెట్టాలని కొందరు తమ కురుచతత్వాన్ని బయట పెట్టుకుంటున్నారు. టీఆర్‌ఎస్, బీజేపీ చీకటి దోస్తానా, పై పై కుస్తీ పోటీల నుంచి దృష్టి మళ్లించి, కాంగ్రెస్ మీద బురద చల్లే ఎత్తులు వేస్తున్నారు. ఈటల రాజేందర్ రాజీనామా ఆమోదం పొందిన వెంటనే అభ్యర్థిని ప్రకటించలేదని, అందుకు ఏవో రహస్య కారణాలు ఉన్నాయంటూ మరి కొందరు తలా తోకా లేని వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి అంటగట్టాలని ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక అభ్యర్థిని ప్రకటించడానికి ఒక విధానం ఉంది. స్థానిక నాయకుల అభిప్రాయం, జిల్లాకు చెందిన అగ్రనాయకుల ప్రతిపాదనలకు అనుగుణంగా రాష్ట్ర, కేంద్ర నాయకత్వం ఒక నిర్ణయం తీసుకుంటుంది. హుజూరాబాద్ ఉపఎన్నిక విషయంలోనూ అదే విధానాన్ని అనుసరించింది. గత ఎన్నికలో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థిని అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్ నయానా, భయానా తమలో చేర్చుకుంది.

ఇది కూడా కాంగ్రెస్ పార్టీలో కొంత అయోమయాన్ని కలిగించిందనేది వాస్తవం. యువకుడు, పార్టీకి కట్టుబడి, అంకితభావంతో పనిచేసే అభ్యర్థిని ఎంపిక చేయాలని జిల్లా నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం సమష్టిగా తీసుకున్న నిర్ణయం మేరకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నిర్ణయం, ప్రకటన జరిగింది. ఇది రేవంత్ రెడ్డి వ్యక్తిగత, ఏకపక్ష నిర్ణయం అనే ప్రచారం పూర్తిగా అవాస్తవం. పార్టీ తీసుకున్న నిర్ణయం మేరకు నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హుజూరాబాద్‌లో 6 సభలను నిర్వహించారు. రాష్ట్ర నాయకులు కూడా ఒక్కొక్క బూత్ ఇన్‌చార్జిగా శక్తి వంచన లేకుండా పని చేశారు. రాజకీయాల్లో ఫలితాలు సాధారణంగా ఒక్క అంశం మీద ఆధారపడి ఉంటాయి. హుజూరాబాద్ ఉపఎన్నిక కేవలం ఇద్దరు వ్యక్తుల (కేసీఆర్, ఈటల రాజేందర్) మధ్య ఆధిపత్య పోరాటం. ఇక్కడ కేసీఆర్‌ను ప్రజలు అసహ్యించుకున్నారు. ఇందుకు గత ఏడేళ్ళ కాలంలో కేసీఆర్ ప్రభుత్వ పనితీరు, విధానాలు, ఆయన అహంకారం వంటివన్నీ దోహదం చేశాయి. కేసీఆర్ వ్యతిరేక ఓట్లు చీలకూడదు, టీఆర్‌ఎస్ గెలవకూడదు అని గట్టిగా నిర్ణయించుకున్నారు. 2004 ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అంతకుముందు సిద్దిపేటలో జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు కేవలం 3000 ఓట్లే వచ్చాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం.

# కుప్పంలో కనిపించని పోరాటం

తిరుపతి, నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు మున్సిపల్ ఎన్నికలు షాకిచ్చాయనే చెప్పాలి. మూడు ప్రాంతాల్లో ఎక్కడా టీడీపీకి ఫలితాలు అనుకూలంగా లేవు. కేవలం ఒక్క మున్సిపాలిటీలోనే టీడీపీ విజయం సాధించింది. అక్రమాలు జరిగాయని తప్పించుకోవచ్చు. వైసీపీ దౌర్జన్యాలని చెప్పి చంద్రబాబు డైలాగ్ లు కొట్టవచ్చు. కానీ వాస్తవ పరిస్థితి చూస్తే ప్రజలు టీడీపీకి అనుకూలంగా లేరన్నది మరోసారి అర్థమయింది. సొంత నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీ చేజారిపోవడం రాష్ట్రంలో టీడీపీ దుస్థితికి అద్దం పడుతుంది. చంద్రబాబు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కేవలం రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాయతీ అని ప్రజలను డైవర్ట్ చేయాలనుకుంటే పొరపాటే. జనంలోకి వెళ్లకుండా పార్టీ కార్యాలయంలో కూర్చుని వైసీపీ పై నిందలు వేస్తే ప్రజలు పట్టించుకోరని ఇప్పటికే అనేక ఫలితాలు వెల్లడించాయి. కానీ చంద్రబాబు మాత్రం తన పద్ధతి మార్చుకోలేదు. అనుకూల మీడియా సహకారంతో అందలం ఎక్కవచ్చని భావిస్తున్న చంద్రబాబుకు కుప్పం ఫలితాలే గుణపాఠం చెప్పాయని అనుకోవాలి. నిజానికి కుప్పంలో అధికార పార్టీ అనేక అక్రమాలకు పాల్పడి ఉండవచ్చు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి ఉండవచ్చు. కానీ నువ్వు మూడు దశాబ్దాలుగా కుప్పంలో ఉండి సాధించిందేమిటన్న సందేహం ఖచ్చితంగా కలుగుతుంది. ఏడు సార్లు కుప్పం ప్రజలు గెలిస్తే అక్కడ నీ పట్టేమిటన్న ప్రశ్న తెలెత్తుతోంది.




ఎన్ని ప్రలోభాలు పెట్టినా నీ నాయకత్వం సరిగ్గా ఉంటే ప్రజలు ఎందుకు అటు వైపు మొగ్గు చూపుతారు. దొంగ ఓట్లంటూ తప్పించుకోవడానికి చూస్తే నిన్ను ఏమీ అనలేం. నీ ఖర్మ అని వదిలేయడం తప్ప. అన్ని చోట్లా మంచి ఫైట్ ఇచ్చినా? ఇక మిగిలిన మున్సిపాలిటీల్లో నాయకత్వం ఉన్న చోట కొద్దో గొప్పో టీడీపీ పోరాడింది. దాచేపల్లిలో మంచి ఫైట్ ఇచ్చింది. 12 మున్సిపాలిటీల్లో కుప్పం తప్ప అన్ని చోట్లా టీడీపీ కొద్దోగొప్పో ఫైట్ ఇచ్చింది. దీనిని ఏమనుకోవాలి. నాయకత్వ సమన్య అనుకోవాలా? ఇప్పటికైనా చంద్రబాబు పరనిందలను మానుకుని ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిది. లేదు.. నేనింతే అని అనుకుంటే వచ్చే ఏ ఎన్నికల్లో అయినా ఇదే రకమైన ఫలితాలు చూడక తప్పదు. నాయకత్వం ఉన్నా ప్రజల్లో నమ్మకం కల్గించలేకపోవడమే ఈ ఓటమికి ప్రధాన కారణం.

## జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం సద్వినియోగం చేసుకోండి: మునిసిపల్ కమిషనర్ డి.రవీంద్ర



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ డి.రవీంద్ర కోరారు. గురువారం కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా రుణాలు పొంది ఇళ్లు నిర్మించుకున్న, ప్రభుత్వం ఇచ్చి న పట్టా భూమిలో ప్రభుత్వ లబ్దితో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఈ పథకం ద్వారా రుణాలు ఏవీ కూడా లేనట్లుగా క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందవచ్చున్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు పట్టణ పరిధిలో లబ్దిదారులు రూ. 15 వేల రూపాయలు సచివాలయంలో చెల్లించాలన్నారు. చెల్లించిన వారికి డిసెంబరు 21 న వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇళ్లు రెండు మూడు చేతులు మారితే వారు రూ.30 వేలు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సంబంధిత ఆస్తి క్రయ, విక్రయాల సమయంలో ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

## అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు: టి యన్ యస్ ఎఫ్ చిలకలూరిపేట నియోజకవర్గ విద్యార్థి విభాగం




చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నాశనం చేసే ప్రభుత్వ జీవోలు 42,50,51 లను తక్షణమే రద్దు చేయాలని అడిగితే అక్రమ అరెస్టు చేస్తారా! అని చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నాశనం చేసే ప్రభుత్వ జీవోలు 42,50,51 లను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో ఏపి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులను పోలీసులు అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. ఉద్యమాలను, పోలీసులను ఉపయోగించి అణచివేయాలని ప్రయత్నించడం నీచమైన చర్య అని మండిపడ్డారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థను నాశనం చేస్తున్న జీవోలను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగేది లేదు అని ఈ సందర్భంగా తెలియజేశారు. అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నాశనం చేసే ప్రభుత్వ జీవోలు 42,50,51 లను తక్షణమే రద్దు చేసే వరకు పోరాడతామని తెలియజేశారు. ప్రభుత్వ జీవోలు రద్దు చేసే వరకు ఏ త్యాగానికైనా వెనుకాడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీ యన్ యస్ ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జాకీర్ హుస్సేన్, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు గట్టినేని విజయసాయి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ అజార్, మాలెంపాటి ప్రవీణ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి మద్దిబోయిన చంద్రశేఖర్ మరియు పలువురు నాయకులు రఘువీర్(పండు), గోపిదేశి బాలయ్య, రాజు, ఫజల్ ఖాన్, శరత్, జశ్వంత్(బుజ్జి) తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెడన జడ్పిటిసి ఉపఎన్నిక టిడిపి కైవసం టిడిపి చేతిలో చిత్తుగా ఓడిపోయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



బంటుమిల్లి (పెడన) ప్రజా పాలన ప్రతినిధి నవంబర్ 18: కృష్ణాజిల్లా పెడన జడ్పిటిసి స్థానాన్ని టిడిపి కైవసం చేసుకోంది గురువారం జరిగిన ఓట్ల ఫలితాలతో టిడిపి అభ్యర్థి అర్జ వెంకట నగేష్ తన సమీప వైసిపి అభ్యర్థి గుడిసేవ లక్ష్మి రాణి పై 644 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు అధికార పార్టీ ఎమ్మెల్యే జోగి రమేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జడ్పిటిసి ఉప ఎన్నికలు టిడిపి అభ్యర్థి వెంకట నగేష్ విజయం సాధించడంతో వైయస్సార్సీపి పార్టీకి ఊహించని భారీ షాక్ తగిలింది అధికారంలో ఉండి వైయస్సార్ సిపి పార్టీ అభ్యర్థి ఓటమి చెందడంతో కార్యకర్తలు నాయకులు నిరాశకు లోనయ్యారు పెడన రూరల్ గ్రామాల్లో గత ఐదు రోజులుగా ప్రచారం నువ్వానేనా అన్నట్టుగా నిర్వహించారు పెడన ఎమ్మెల్యే జోగి రమేష్ టిడిపి ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ లు పార్టీ అభ్యర్థుల విజయం కోసం ముమ్మర ప్రచారం నిర్వహించార ఇరు పార్టీ నాయకులు కూడా పోలింగ్కు ముందు రోజు ఓటర్లకు మద్యం నగదు ఎర్ర చూపించారు ఏదేమైనా పెడన ప్రజలు మంచి వ్యక్తిని జడ్పిటిసి గా ఎన్నుకున్నారు అనేది ఈ జడ్పిటిసి ఉప ఎన్నికలకు నిదర్శనం వైయస్సార్సీపి అభ్యర్థి లక్ష్మీ రా నీకు 9291 తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వెంకట నగేష్ 9969 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 120 379 ఓట్లుగా ప్రకటించారు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అర్జా వెంకట నగేష్ 6 4 4 ఓట్ల మెజారిటీతో గెలిచినట్లుగా రిటర్నింగ్ అధికారులు ఎన్నిక ధ్రువపత్రం అందించారు అధికారంలో ఉండి కూడా జడ్పిటిసి స్థానం పరాజయం పాలవడంతో పార్టీ నాయకులు లోలోపల మధనపడు తున్నారు అటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు ఈ విజయానికి కారణం కీర్తిశేషులు కాగిత వెంకట్రావు అని అందు నా వెంట ఉండి వెన్నుతట్టి నా విజయానికి యువ నాయకులు కాగిత కృష్ణప్రసాద్ అని వెంకట నగేష్ అన్నారు ముందు పెడన పట్టణ అభివృద్ధివైపు పని చేస్తామని మీడియాకు తెలిపారు.

## పాత పద్ధతిలో ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేయాలి




గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్:–పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు పాతర వేసే దానిలో భాగంగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ఎత్తివేతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని జిల్లా నాయకులు బిసి ఎస్టి మైనార్టీ విద్యా సమైక్య మద్దిలేటి ఆరోపించారు, గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల సమైక్య ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు గోడపత్రికలు విడుదల చేశారు ఈ సందర్భంగా మద్దిలేటి మహబూబ్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా ఇంటర్ నుండి పిజి వరకు ఏ కాలేజీలో అయినా ఏ కోర్సుల్లో అయినా ఎంత ఫీజు అయినా పూర్తి పూరి గుడిసెలో ఉండే విద్యార్థి కూడా ఉన్నత చదువులు చదువుకోవలన్న మంచి ఆశయంతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఇంటర్ డిగ్రీ పీజీ ఇంజినీరింగ్ మెడిసిన్ వంటి కోర్సులు ఉచితంగా చదువుకున్నారన్నారు వైసిపి అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఎన్నికల ముందు పాదయాత్రలో తండ్రి ఆశయాలను కొనసాగిస్తామని సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగిస్తామని ఏ విద్యార్థి ఫీజులో లక్ష ఉన్న కూడా బరిస్తామని చెప్పి నేడు పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంటు తీసివేశారాని ఆవేదన వ్యక్తం చేశారు బిసి ఎస్టి మైనార్టీ ఓసిలో ఉన్న పేద విద్యార్థులకు మరియు మైనార్టీ ఎంబీఏ ఎంసీఏ ఈలాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదవకూడదా అని ప్రశ్నించారు పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసిన ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోతారన్నారు ఎప్పుడూ లేనట్టుగా డిగ్రీ కళాశాలలో 30 శాతం సీట్లను రాష్ట్ర ప్రభుత్వం అమ్ముకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఏఏ ఫీజులు నిర్ణయించినదో ఆ ఫీజులను నేరుగా విద్యాసంస్థల యజమానుల ఖాతాల్లో జమ చేసి ఏ విద్యార్థి నుంచి కూడా ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ సంక్షేమ హాస్టళ్లలో సన్నబియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు కళాశాల స్థాయి హాస్టల్ కు సొంత భవనాలను నిర్మించి విద్యారంగ సమస్యల పరిష్కరం చూపాలన్నారు త్వరలో విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాదిక్ మహబూబ్బాషా తిరుమలేష్ శరత్ నాయుడు సలీం రాఘవా మంజునాథ్ విజయ్ చంటి మునిస్వామి రాజేష్ సుభాష్ రంజిత్ చిన్న,విజయ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మందాడి చెరువు ను పరిశీలించిన ఆర్డీఓ



కావలి, నవంబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని మందాటి చెరువును గురువారం ఆర్డిఓ శీనా నాయక్ , మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, తహశీల్దార్ మాధవరెడ్డి పరిశీలించారు. నిలిచిన వర్షపు నీరు ను ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడతామని చెప్పారు. లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కువగా నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే తమకు తెలియ చేయాలని చెప్పారు. ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

## మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లకి ఆర్థిక చేయూత



పులివెందుల, ప్రజాపాలన ప్రతినిధి:లింగాల మండల లో డ్వాక్రా మహిళలు చేపట్టిన మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లకి ఆర్థిక చేయూత అందజేయనున్నట్లు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వైయస్సార్ క్రాంతి పదం ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్నపల్లి ఇప్పట్ల లింగాల కోమన్నూతల వెలిదండ్ల అంబకపల్లి మొదలైన గ్రామాలలో డ్వాక్రా మహిళలు నిర్వహిస్తున్న పలు రకాల మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లతో కలసి సందర్శించారు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ, ప్యాకింగ్ చేయడం మరియు మార్కెటింగ్ చేయడం ద్వారా జీవనోపాధి పొందుతున్న మహిళలకు 40 వేల రూపాయలు సూక్ష్మ రుణ ప్రణాళిక ప్రకారం అందజేస్తామని తెలిపారు. డ్వాక్రా సంఘం లో సభ్యురాలు మంచి నాణ్యమైన ఆహార పదార్థాలు తయారు చేయడం సప్లై చేయడం ద్వారా మహిళ ఎంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్ చేయుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలు ఎంచుకున్న రంగాలలో పెట్టుబడిని సమకూర్చుట కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వైయస్సార్ ఆసరా డ్వాక్రా రుణమాఫీ నిధులు విడుదల చేస్తుందని వైయస్సార్ చేయూత పథకం, శ్రీనిధి, జగనన్న తోడు పథకాల నిధులతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ జయపాల్ గ్రామ సమాఖ్య అసిస్టెంట్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు....

## వ్యక్తిగత వికాసానికి ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవాలి: గ్రంథాలయ అధికారి కావూరి రమాదేవి



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజైన గురువారం విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన 120మంది విద్యార్థులు పాల్గొని జాయోద్యమంలో గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై వ్యాస రచన రాసారు. ఈ సందర్బంగా గ్రంథాలయ అధికారిని కావూరి రమాదేవి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలు చదవాలన్నారు.బాల్యంలోనే పఠనం పై అభిరుచి కలిగి ఉండాలన్నారు. తీరిక సమయంలో గ్రంధాలయంకు వచ్చి పుస్తక పఠనం అలవరచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రమాదేవితో పాటు సిబ్బంది శివపార్వతి, వలి, వీర్రాజు, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలో కోట సుబ్బారావు కు సత్కారం




అవనిగడ్డ: నవంబరు 16 ప్రజాపాలన ప్రతినిధి– అవనిగడ్డ ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లో అవనిగడ్డ సీనియర్ పాత్రికేయులలో ఒకరైన కోట సుబ్బారావుని క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు దీవి సారంగపాణి అయ్యగార్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ పత్రికా దినోత్సవం ఆవశ్యకతను పత్రికా విలువలను కాపాడుకునే అంశాలపై వివరించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటంతో తోపాటు అందులో పని చేస్తున్న పాత్రికేయుల జీవితాలకు భరోసా,భధ్రత కల్పంచేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జే వీ.ఎస్ శాస్త్రి, అలపర్తి గోపాలకృష్ణ, చందు శ్రీనివాసరావు, సామర్ల మల్లికార్జునరావు, ఇమ్మడిశెట్టి రామారావు, వైయస్సార్సీపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కష్టానికి దక్కిన ఫలితం:మందా జక్రి విజయం



జి.కొండూరునవంబర్ 18: (ప్రజాపాలనప్రతినిధి)జి. కొండూరు మండల జెడ్పిటిసిగా వైసీపీ నేత మందా జక్రధరరావు (జక్రి) ఎన్నికయ్యారు. ఆయన విజయం కష్టానికి దక్కిన ఫలితంగా పలువురు పేర్కొంటున్నా రు.ఆయన సమీప ప్రత్యర్థి గరికపాటి జైపాల్ పై4893 ఓట్లు బారి మెజార్టీతో గెలుపొందినారు. జి.కొండూరు మండలంలోని కందులపాడు గ్రామంలో మందా జక్రి మందా జయరాజు, రాఘవమ్మ దంపతులకు అక్టోబ ర్ 27, 1976న జన్మించారు. పువ్వు పుట్టగానే పరి మళిస్తుందన్నట్టు మందా జక్రి యుక్త వయసులోనే క్రియాశీలక రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిం చా రు. మందా జక్రి తండ్రి జయరాజు కాంగ్రెస్ పార్టీలో సీ నియర్ నేతగా గుర్తింపు పొందారు. మందా జయరాజు రెండు పర్యాయాలు కందులపాడు సర్పంచ్ గా ప నిచేశారు. అప్పటినుంచీ మందా జక్రి ఎంతో బా ధ్య తగా ప్రజా సమస్యలపై స్పందించేవారు. నిత్యం ప్రజ ల్లో ఉంటూ ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత జిల్లా ప్రచార క మిటీ సభ్యునిగా మందా జక్రి వైసిపి బలోపేతానికి కృ షి చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కక్ష సా ధింపు చర్యలు చేపట్టిన సమయంలో మందా జక్రి కక్ష సాధింపు చర్య నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చే పట్టారు. 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ కన్వీనర్గా బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో తన స్వంత సొ మ్మును ఖర్చుపెట్టి పార్టీ కార్యాలయాన్ని నిర్వహిం చారు. 2019లో మైలవరం ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం కృషి చేశారు. ఒక పక్క మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అధికారంలో ఉండగా తెలుగుదేశం పార్టీ ప్రజా వ్యతిరేక విధానా లను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపే తానికి కృషి సల్పారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి అప్పట్లో చేపట్టిన పాదయాత్రలో మందా జక్రి పాల్గొన్నారు. వె న్నంటే ఉండి ప్రోత్సహించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఓట రు దేవుళ్ళకు కృతజ్ఞతలు తెలిపారు.

# యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు "ఈ- ఆశా" శిక్షణా కార్యక్రమం

చిలకలూరిపేట (ప్రజాపాలన ప్రతినిధి): యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం వారిచే మొబైల్ ఫోన్లు ఇవ్వబడినవి. ఈ మొబైల్ ఫోన్ల ద్వారా ఆశా కార్యకర్తల యొక్క పని వివరాలను ప్రతి దినము ఆన్ లైన్ చేయుట కొరకు ప్రభుత్వం వారిచే వారికి ఈ-ఆశా అను యాప్ ను అందుబాటులోకి తెచ్చుట జరిగినది. ఈ యాప్ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యడ్లపాడు నందు ది.18-11-2021 నుండి 7 రోజుల పాటు ఆశా కార్యకర్తల కు శిక్షణా కార్యక్రమంఏర్పాటు చేయుట జరిగినది. ఈ కార్యక్రమ శిక్షణ ఇచ్చుచున్న సాంకేతిక సిబ్బంది అయిన షేక్ రిజ్వాన్ మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన 1000 జనాభా వివరాలు అనగా స్త్రీలు, పురుషులు, గర్భిణీ స్త్రీలు, బాలింత స్త్రీలు, 0-5సం. లోపు పిల్లల సంఖ్య వివరాలను పొందుపర చటం జరుగుతుంది. ఆ పై యాప్ నందు గర్భిణీ స్త్రీలు, కాన్పులు, అపుడే పుట్టిన బిడ్డ వివరాలు, తల్లీ బిడ్డకు ప్రసూతి అనంతర సేవలు, పిల్లలకు టీకాలు వేయు కార్యక్రమం, ప్రతి రెండవ శుక్రవారం గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషకాహార కమిటీ సమావేశము నిర్వహించుట మరియు ప్రతి మొదటి మరియు రెండవ శుక్రవారం గ్రామ ఆరోగ్య పోషకాహార దినములు



నిర్వహించి వాటి వివరాలు ఈ యాప్ నందు నమోదు చేయుట జరుగుతుంది. జాతీయ అయోడిన్ లోప నివారిత కార్యక్రమం నిర్వహించి వాటి వివరాలు నమోదు చేయుట అలాగే గ్రామ ప్రజలకు ఆరోగ్య అవగాహన కొరకు సమాచారం ఈ యాప్ ద్వారానే ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించుట జరుగుతుంది. ఈ యాప్ ద్వారా పై ఆరోగ్య అధికారులకు మరియు ప్రభుత్వానికి ప్రతి 1000 జనాభా లో ఉన్న అందరి ఆరోగ్య వివరాలు అతి తక్కువ సమయంలో తెలుసుకొనుటకు వీలు కలుగుతుంది. మరియు మరింత మెరుగ్గా ప్రజలకు ముఖ్య మాతృ, శిశు సంరక్షణ సంభందిత ఆరోగ్య సేవలు అందించుట3 తద్వారా మాతృ మరణాలు మరియు శిశు మరణాలు గణనీయంగా తగ్గించుటకు వీలు కలుగుతుంది. ఈ కార్యక్రమం ఆశా కార్యకర్తలు, కె.శ్రీనివాసరావు,ఐ సి. సిహెచ్ఓ వి.రాజ శేఖర్, ఆరోగ్య పర్యవేక్షకులు, యం..ఆగ్నేసమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు మరియు ఆశా నోడల్ ఆఫీసర్ మరియు డాక్టర్ బి.లక్ష్మ నాయక్ , వైద్యాధికారి,డాక్టర్ యస్ హెచ్ శ్యాంసన్, వైద్యాధికారి పర్యవేక్షణ లో జరిగినది.

## డివిజన్‌లో నూతనంగా 01 కేసులు నమోదు: ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ,నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: గుడివాడ డివిజన్‌లో 01 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. గురువారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా కేసులు 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గుడివాడ రూరల్‌లో 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## సామాజిక సమస్యలే కవితా ఇతివృత్తం కావాలి: మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా



గుడివాడ,నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: సామాజిక సమస్యలు ప్రజా సమస్యలు ఇతివృత్తంగా రాసిన కవితలు 10కాలాల పాటు మనగలుతాయని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జీ) అన్నారు. గురువారం షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 54వ గ్రంథాలం వార్షికోత్సవంలో భాగంగా కవిసమ్మేళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కవులు తమ రచనల ద్వారా ప్రజల హృదయలను తట్టిలేపారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రమాదేవి, తెలుగు భాష వికాస సమితి అధ్యక్షులు డి.ఆర్.బి ప్రసాద్, సిబ్బంది పి.రవిచంద్ర, పి.శాంతి, వి.సునీత, డి.ఆశాజ్యోతి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిగా సెయింట్ఆన్స్ కాలేజీలో అడుగుపెడితే.., ఉద్యోగస్తునిగా బయటకు రావడమే..!



చీరాల(ఒంగోలు) నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: ఆ కళాశాలలో చేరితే.., ఉన్నత స్థాయికి చేరినట్లే...,విద్యార్థిగా చీరాల సెయింట్ ఆన్స్ కాలేజీలో అడుగుపెడితే.., ఉద్యోగస్తునిగా బయటకు రావడమే అన్న విషయాన్ని...., మరోసారి రుజువు చేసుకుంటూ....., ఆంధ్ర ప్రదేశ్ ఇంజినీరింగ్



అగ్రికల్చర్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ - 2021 నందు, కన్వీనర్ కోటాలో, చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో, 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు, కళాశాల సెక్రటరి పనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కన్వీనర్ కోటాలో, 100 శాతం సీట్లు 37 కళాశాలలలో భర్తీ కాగా, అందులో సెయింట్ అన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఒకటని, ఇది కళాశాలకు గర్వకారణమని తెలిపారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులలో 663 సీట్ల గాను 663 సీట్లు భర్తీ అయినట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు వివరించారు. కన్వీనర్ కోటాలో 100 శాతం సీట్లు భర్తీ అయిన సందర్భముగా, కళాశాలలో విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య భారీ కేకును కోసి, టపాసులను పేల్చారు. విజయోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భముగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ


### స్వర్గీయ మాదాల సురేష్ జ్ఞాపకార్థం,అల్పాహారం, దుప్పట్లు పంపిణీ

చీరాల(ఒంగోలు) నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, దాతల సహకారం తో వృద్ధాశ్రమం లో వృద్ధులకు అల్పాహారం అందించి



అనంతరం వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. వివరాల్లోకి వెళ్తే రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో చీరాల నవాబుపేటలోని పాండురంగ వృద్ధాశ్రమములోని 25 మంది వృద్ధులకు, స్వర్గీయ మాదాల సురేష్ జ్ఞాపకార్థం, భార్య శారద దేవి ఆర్థిక సహకారంతో, అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, కోశాధికారి బి. బాల గోకుల్ కుమార్, యం. వి.రామారావు, వి.బి.వి. సత్యనారాయణ, నాగరాజు, శారదా దేవి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## లింగాష్టకం-బిల్వాష్టకం పుస్తక ఆవిష్కరణ





చీరాల(ఒంగోలు) నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: రెడ్డి జనసేవా సంఘం చీరాల కార్యాలయంలో, సంఘఅధ్యక్షులు ఆరె గిరిధర రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, సంఘ గౌరవ అధ్యక్షులు భవనం బద్రిరెడ్డి, విశ్రాంతి ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి, విశ్రాంత ఆంధ్ర బ్యాంకు డిప్యూటీ మేనేజర్ డి.విద్యా సాగర్, విశ్రాంత ప్రిన్సిపాల్ నాగవీరభద్రాచారి, అధ్యాపకులు బి.తిలక్ ముఖ్యఅతిధులుగా పాల్గొని, తిరుమల తిరుపతి దేవస్థానం, హిందు ధార్మిక పరిషత్ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు అల్లూరి శివకోటేశ్వరరావుచే, సంకలనం చేయబడిన 'లింగాష్టకం-బిల్వాష్టకం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. శివకోటేశ్వరరావు మాట్లాడుతూ,ఈ పుస్తకాలను ఈనెల 21వతేది ఆదివారం, వాడరేవులోని బ్రహ్మాస్ అతిథిగృహం నందు, జరుగనున్న కార్తీకవన సమారాధన కార్యక్రమంలో, భక్తులకు,సంఘీయులకు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బొందలపాటి జయభారత్ రెడ్డి, కోశాధికారి కల్లం అంజి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకరరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బాలల హక్కులు-పరిరక్షణకు స్నేహపూరిత గ్రామకమిటీ సభ్యులు బాధ్యతో పనిచేయాలి: మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమారాణి



గుడావాడ, నవంబరు,19.- ప్రతి గ్రామంలో బాలిక, బాలుడి హక్కులు కాపాడడమే గ్రామ స్థాయి బాలల రక్షణ కమిటీ ప్రధాన లక్ష్యమని మహిళా సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టరు ఉమారాణి అన్నారు. స్థానిక కైకాల సత్యనారాయణ మున్సిపల్ ఆడిటోరియంలో డివిజన్ పరిధిలో ఉమెన్ బాలల హక్కులు, రక్షణ పై ఎంపిక చేసిన స్నేహపూరిత గ్రామాల కమిటీ సభ్యులతో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమారాణి సీఆర్ఓఎఫ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్,వరల్డ్ విజన్ డైరెక్టరు జోషి ఎంపిడిఓ వెంకటరమణ,డివిజన్ పరిధిలో గల సీడీపీలుతో కలసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు డివిజన్ పరిధిలో బాలల హక్కులను సంరక్షించేందుకు ఐసీడీఎస్ ప్రాజెక్టులు ద్వారా గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు.





ఎంపిక చేసిన గ్రామాల్లో గ్రామ స్థాయి కమిటీలు సమావేశాలు నిర్వహిస్తూ బాలల ఆరోగ్యం, పౌష్టికాహారం, సురక్షితమైన తాగునీరు, మంచి వాతావరణం, వివక్షత, లైంగిక, శారీరక మానసిక దోపిడీ మరియు వేధింపులకు గురికాకుండా జీవించేలా ఈ కమిటీలు సేవలందించాలన్నారు. ఐసిడియస్ వ్యవస్థను బలోపేతం చేసి పిల్లలు, గర్భవతులు, బాలింతల పోషణస్తితిని మెరుగు పరచుట కొరకు పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ వారి సూచనలతో రూపొందించిన యాప్ లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గర్భవతుల, బాలింతల, పిల్లలు వివరాలు నమోదు చేయాలన్నారు. బాల సదనాలు ద్వారా అనాథ, పాక్షిక అనాథ , దారిద్ర్య రేఖకు దిగువన గల కుటుంబాలలోని బాలికలకు ఉచిత ఆవాసం మరియు విద్య అందించుట కొరకు ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా జిల్లాలో 21 ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో ఒక్కొక్క గ్రామాన్ని ఎంపిక చేసి కమిటీలను నియమించామన్నారు. బాలల స్నేహపూరిత గ్రామాలు తీర్చి దిద్దేందుకు ఈ కమిటీలు బాధ్యతా యుతంగా పనిచేయాలన్నారు. బాల్య దశలో అన్ని విద్య నుంచి ప్రతీదీ నేర్చుకోవాలి కనుక ఆదిశగా స్నేహపూరిత వాతావరణంలో అవరోధాలు లేకుండా బాలలహక్కులను కాపాడేందుకే చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. బాలలు వివక్ష, దోపిడీ మరియు వేధింపులక నుంచి రక్షణపొంది వారి సంపూర్ణ హక్కలను ఆహారం, విద్య ఆరోగ్యం, గౌరవం ఆటాపాటా, ఉల్లాసం పొందగలుతారో అటువంటి వార్డులను గ్రామాలను బాలల స్నేహపూరిత గ్రామాలంటారన్నారు. బాలలకొరకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన చట్టాలు, చట్టపరమైన దత్తత గురించి శిక్షణను అందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సమావేశంలో యంపిడీవో వెంకటరమణ, సీఆర్ఎఎఫ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, వరల్డ్ విజన్ డైరెక్టరు జోషి, సీడీపీవో సముద్రవేణి ప్రసంగించగా సూపర్వైజర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణతో ప్రాణరక్షణ: ఎస్పీ మలికాగర్గ్

### హెల్మెట్ వాడాలని వాహన దారులకు ఎస్పీ సూచన



చీరాల(ఒంగోలు) నవంబరు 18 ప్రజాపాలన ప్రతినిధి: హెల్మెట్ ధారణ, ప్రాణానికి రక్షణ అని, హెల్మెట్ ధరించడం వలన, అనుకోని ప్రమాదాలు జరిగినా, ప్రాణాలు కోల్పోయే అవకాశాలు తక్కువని ఎస్పీ మలికాగర్గ్ అన్నారు. వేటపాలెం మండలం పొట్టి సుబ్బయ్య పాలెం గ్రామంలో, రహదారి భద్రత నిబంధనలపై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మలికా గర్గ్, గురువారం రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా,, గ్రామస్థులు ఏర్పాటుచేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వలన, అనుకోని ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కోల్పోయే అవకాశాలు తక్కువని చెప్పారు. అదేవిధంగా మహిళలు దిశ యాప్ కూడా డౌన్లోడ్ చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఈ యాప్ డౌన్లోడ్



చేసుకోవడం వల్ల, మహిళలు ఏదైనా ప్రమాదంలో ఉంటే, పోలీసులు కాపాడగలరని తెలిపారు. దుప్పట్లు పంపిణీ చేస్తున్న రోటరీ అధ్యక్షులు పుస్తకం ఆవిష్కరిస్తున్న అతిధులు రహదారి భద్రతా నియమాలు పాటిస్తామని ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ మధ్య రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఆ గ్రామానికి చెందిన కోడూరి రాము స్మృత్యర్థం, రాము తల్లి తండ్రులు వితరణగా ఇచ్చిన హెల్మెట్లను, ఎస్.పీ. మల్లికా గార్గ్, డీఎస్పీ. పీ శ్రీకాంత్ లు స్థానిక యువకులకు, సచివాలయ మహిళా పోలీసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్. ఐ. కమలాకర్, ఈపూరుపాలెం ఎస్.ఐ ఎస్.సుబ్బారావు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మందాడి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలి, నవంబర్ 18, ప్రజా పాలన ప్రతినిధి: కావలి మున్సిపాలిటీ పరిధిలోని మందాటి చెరువు కలుజును గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి: పోటు శ్రీనివాసరావు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పాఠశాలల యందు విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం (జగనన్నగోరుముద్ద)లో నాణ్యమైన పోషక విలువలు కల్గిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావు.అన్నారు. పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డిమున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు మధ్యాహ్న భోజనం తిని సంతృప్తి వ్యక్తంచేశారు.ప్రతి రోజూ ఉపాధ్యాయులందరూ ఒక్కొక్క రోజు ఒకరుతప్పకుండా భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించేలా మధ్యాహ్న భోజనసిబ్బందికి సూచించారు ప్రధానోపాధ్యాయులు, ఐయంయంయస్ యాప్ నందు ప్రతిరోజూవివరాలు నమోదుచేయాలని సూచించారు..భోజనం తయారీ సమయంలో పరిశుభ్రత పాటించాలనప్రతిరోజూమోనూ తప్పక పాటించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు వి.శివరామకృష్ణ, ఉపాధ్యాయులు కే.సుధ,ఏ.నీలిమ.టి.కుమారి.పాల్గొన్నారు.

## మహా పాదయాత్రలో నిబంధనలు పాటించాలి: డిఎస్పీ ప్రసాద్



కావలి, నవంబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: మహా పాదయాత్ర లో హైకోర్టు నిబంధనలు పాటించాలని డి.ఎస్.పి ప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున రైతుల రక్షణ మా బాధ్యత అని పాదయాత్రలో కోర్టు గుర్తింపు పొందిన రైతులకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. -ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు, ఐదుగురు సీఐలు, ఎస్సైలు 12 మంది, మొత్తం 142 మంది సిబ్బందితో బందోబస్తు ఉంటుందని తెలియజేశారు. స్వాగతాలు పలకడం, టపాసులు కాల్చడం నిషేధం. కార్యక్రమం మొత్తం వీడియో తీసి హైకోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. రైతులు దారిలో ప్రెస్ మీట్ నిర్వహించరాదని ఎక్కడైనా ఆగినప్పుడు మాత్రమే నిర్వహించుకోవాలని చెప్పారు. బయటి వ్యక్తులు, పార్టీల వారు ఈ పాదయాత్రలో పాల్గొనరాదని నిబంధనలు ఉల్లంగిస్తే కోర్టు ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో సి ఐ లు శ్రీనివాస్ రావు, ఖాజావలి మల్లికార్జున, ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేడు పుట్ట హుండీ లెక్కింపు

పొన్నూరు, నవంబర్ 18(ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం కట్టేంపూడి గ్రామ పరిధిలోని శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయం(పుట్ట)హుండీలను ఈ నెల 19 శుక్రవారం లెక్కిస్తామని దేవాలయ మేనేజర్ ఎం.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ బాపట్ల ఇన్స్పెక్టర్ ఎస్.కుమార్ బాబు పర్యవేక్షణలో ఈ హుండీలా లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు. దేవాలయ కార్యకర్గం గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు.

## విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు



పొన్నూరు, నవంబర్ 18(ప్రజాపాలన ప్రతినిధి) : 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం చిత్ర లేఖనం పోటీలు జరిగాయి. నిడుబ్రోలు వంంనినివల్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. శాఖా గ్రంథాలయం, నిడుబ్రోలు వారిఆధ్వర్యములో జరిగిన ఈ పోటీలను శ్రీతాళం సుదర్శనబాబు, యమ్. ప్రసాదు , బి. అన్నారావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నిడుబ్రోలు మునిసివల్, హైస్కూల్ ఉపాధ్యాయులు , గ్రంథాలయాధికారి చెరకూరి సుబ్రహ్మణ్యం, స్కూలు పిల్లలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 11న జాతీయ లోక్ అదాలత్ జడ్జి

పొన్నూరు, నవంబర్18( ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో డిసెంబరు 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సి విల్ జడ్జి మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్ ఎం.సత్యకుమారి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. క్రిమినల్, సివిల్,చెక్ బౌన్స్ లాంటి ఎలాంటి కేసులనైనా ఖర్చు లేకుండా సులువుగా పరిష్కారం పొందవచ్చు నని పేర్కొన్నారు. కక్షిదారులు వ్యక్తిగతంగా హాజరుకావఛునని సూచించారు. వివరాలకు 9492662537 సెల్ నెంబర్ కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## బ్రాహ్మణ కోడూరు లో వైసీపీ కార్యకర్త మృతి



పొన్నూరు నవంబర్ 18(ప్రజా పాలన ప్రతినిధి) : మండల పరిధి బ్రాహ్మణ కోడూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తలకాయల కోటేశ్వరరావు అనారోగ్య తో గురువారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న వైసీపీ శ్రేణులు పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య సూచనల మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కోటేశ్వరరావు స్వగృహం లో పార్థివ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పార్టీ అండగా ఉ ంటుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు భవనం పద్మ లీలా , పొన్నూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బోనీ గల వేణు ప్రసాద్ ,మండల కో ఆప్షన్ సభ్యులు(%పీుజ%) పఠాన్ మస్తాన్ షరీఫ్, మోపర్తి ప్రమీల, డాక్టర్ సాంబశివరావు, సౌపాటి శ్రీధర్, ఉప్పుటూరి శివరామకృష్ణ తదితర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కారంచేడులో టిడిపి విజయకేతనం



పర్చూరు (ఒంగోలు) : కారంచేడు మూడో ప్రాదేశిక ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నక్కా శేషారత్నం ఘన విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పాదర్తి వెంకటరత్నం పై 181 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. శేషారత్నానికి పదకొండొందల డెబ్బై ఆరు ఓట్లు రాగా వెంకట తనకు తొమ్మిది వందల తొంభై అయిదు ఓట్లు వచ్చాయి. నోటాకు పదిహేడు ఓట్లు పడ్డాయి. 88 ఓట్లు చెల్లలేదు. విజేత కు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. దీంతో కారంచేడులో టిడిపి శ్రేణులు విజయోత్సవం నిర్వహించాయి.

## రామలింగేశ్వరునికి వెండి కిరీటం బహూకరణ



చీరాల(ఒంగోలు) : కార్తీక పౌర్ణమి నాడు పేరాలలోని గంగా భ్రమరాంబ సమేత పునుగు రామలింగేశ్వర స్వామి కి విలువైన కానుక లభించింది. జి. శివప్రసాద్ దంపతులు స్వామివారికి వెండి కిరీటం బహూకరించారు. ఆలయ అర్చకుడు కారంచేటి నగేష్ కుమార్ దానిని స్వీకరించి స్వామివారికి అలంకరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మేనేజర్ శివనాగ దాసు దాతలను అభినందించారు. ఇతర భక్తులు కూడా విరివిగా విరాళాలు ఇవ్వాలని కోరారు.

## నేర పరిశోధనలో ఏపీ పోలీసుల సామర్థ్యానికి అభినందనలు తెలిపిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీస్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు



చిలకలూరిపేట,(ప్రజాపాలన ప్రతినిధి)నేర పరిశోధనలో ఏపీ పోలీసుల సామర్థ్యానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీస్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానంగా మహిళలు, చిన్నారులపై లైంగిక దాడుల కేసుల దర్యాప్తులో రాష్ట్ర పోలీసు శాఖ దేశంలోనే మొదటి స్థానం సాధించడం గర్వకారణం అన్నారు.కేంద్ర హోంశాఖ నిర్దేశించిన అరవై రోజుల గడువులో ఛార్జిషీట్లు దాఖలు చేయడంలో మన రాష్ట్ర పోలీసులు అద్వితీయమైన పనితీరు కనబరిచారని పేర్కొన్నారు.ఏకంగా 93:80శాతం కేసులు అరవై రోజుల్లోనే ఛార్జిషీట్లు దాఖలు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందని ఓరుగంటి సుబ్బారావు వెల్లడించారు.

ప్రత్యేక ట్రాకింగ్ వ్యవస్థ..

రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై లైంగిక దాడుల కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి దోషులను గుర్తించేందుకు రాష్ట్ర పోలీసు శాఖ ప్రత్యేక వ్యవస్థ ద్వారా పర్యవేక్షించడం బాధితులకు మేలు చేస్తుందన్నారు.కేసు దర్యాప్తులో ఫోరెన్సిక్ ల్యాబ్ లతో పాటు వివిధ సంస్థల నుంచి రావాల్సిన నివేదికలను సకాలంలో తెప్పించేందుకు అధికారులను నిరంతరం అప్రమత్తం చేయడం అభినందనీయని అన్నారు. దర్యాప్తు పూర్తి చేయడంతో పాటు చార్జిషీట్ దాఖలు చేసేలా పర్యవేక్షిస్తోందని తెలిపారు.కేసు దర్యాప్తు ప్రగతిని వివిధ దశల్లో బాధితులకు ఎస్ ఎం ఎస్ ద్వారా తెలియజేయడం గొప్ప విధానమని అన్నారు.

పటిష్టంగా ఐసీజేయస్ విధానం..

క్రిమినల్ జస్టిస్ విధానంలోని అన్ని ప్రధాన విభాగాలకు కేసుల వివరాలను ఆన్లైన్ ద్వారా సమన్వయపరిచేందుకు 'ఇంటర్ ఆపరేటబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టంను పోలీసు శాఖ సమర్థంగా నిర్వహిస్తోందని తెలిపారు.దాంతో దర్యాప్తును సకాలంలో పూర్తి చేసి ప్రాసిక్యూషన్ వేగవంతం చేయడం ద్వారా దోషులకు సత్వర శిక్ష పడేలా చేయడం జరుగుతోందని తెలిపారు. ఐసీజేయస్ విధానం ద్వారా పౌరులకు సేవలు అందించడంలో గతంలో రెండో స్థానంలో ఉన్న పోలీసు శాఖ ఇప్పుడు మొదటి స్థానంలో చేరడం ముదావహమని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ సర్వీస్ కౌన్సిల్ నేషనల్ వర్కింగ్ ఛైర్మన్ ఓరుగంటి సుబ్బారావు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రమాదకర వాతావరణ పరిస్థితులలో సముద్రస్నానాలు తగదు !!: జాయింట్ కలెక్టర్ డాక్టర్ మాధవీలత



మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి ,నవంబర్ 18 , 2021 : నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని ప్రమాదకర వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు ప్రజలను అనుమతించడం లేదని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ. మాధవీలత స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం ఆమె మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్దకు పలువురు అధికారులతో కలిసివెళ్లి వాతావరణ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా జె సి డాక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, ప్రచండమైన తుపాను చెన్నైకి ఆగ్నేయంగా 310 కిలోమీటర్లు, పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 290 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని,ఇది శుక్రవారం వేకువజామున ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిందన్నారు.దీని ప్రభావంతో నేడు, రేపు ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ, దక్షిణ కర్ణాటక, పుదుచ్చేరి ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని, పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆమె వివరించారు. అదే సమయంలో తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని పెద్ద పెద్ద సముద్ర కెరటాలు తీరంలో ఉవ్వెత్తున ఎగసిపడనున్నాయన్నారు. ప్రతికూల వాతావరం పరిస్థితులు ఏర్పడిన కారణంగా ఈ నెల 19 వ తేదీ శుక్రవారం కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఏ ఒక్కరిని అనుమతించడం లేదని ఆమె చెప్పారు. భక్తులు దయతో అర్థం చేసుకుని అధికారయంత్రాంగానికి సహకరించాలని, దూర ప్రాంతాల నుండి సముద్ర స్నానాలకు తరలివచ్చే భక్తులు మంగినపూడి బీచ్, కోడూరు మండలం హంసలదీవికి వెళ్ళవద్దని జెసి అభ్యర్థించారు. కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలను సమీప ఆలయాలలో నిర్వహించుకోవాలని ఆమె సూచించారు.జాయింట్ కలెక్టర్ వెంట డ్వామా పి డి , మచిలీపట్నం ఎంపిడిఓ జి.సూర్యనారాయణ, మచిలీపట్నం ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి , మచిలీపట్నం తహశీల్దార్ సునీల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**రాయలసీమ మహిళా సంఘం జిల్లా కమిటీ**

**మహిళలను విస్మరించడం తగదు**



కడప. ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ఆడబిడ్డలకు ఏకష్టం రానివనాని మాట ఇచ్చిన జగనన్న ఇచ్చిన మాటను నిలుపుకోలేకపోయారని, రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి తస్లీమ్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, మసాపేట సర్కిల్ నందు ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆనాడు పాదయాత్ర సందర్భంలో ఆడబిడ్డలకు అనేకమైన హామీలు ఇచ్చారని, వాటిల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆమె అన్నారు,ఆడబిడ్డలకు పెళ్లికానుక 50 వేల రూపాయలు ఉన్న దానిని లక్ష రూపాయలు చేస్తానని హామీ ఇచ్చారు అధికారంలోకి వచ్చి ఇన్ని సంవత్సరాలలో, దాని ఊసే లేదని ఆమె తెలిపారు. గతంలో మద్యం 50 రూపాయలకు నూరు రూపాయలు తాగేవారు ఈ రోజు 500, 1000 రూపాయలకు త్రాగుతూ భార్య బిడ్డలను గాలికి వదిలేశారని ఇదేనా సంపూర్ణ మద్యపాన నిషేధం అంటే అని ఆమె అడిగారు, 45 ఏళ్లకే పింఛన్ అన్నారే 65 సంవత్సరాలు అయినా పింఛన్లకు నోచుకోవడం లేదు, ఉన్న పింఛన్లు ఏదో ఒక పేరుతో తొలగించటం తగదన్న అని ఆమె కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మహిళలు ఉన్నత పదవుల్లో ఉండటం అభినందననియమే ఇవన్నీ చెప్పుకునేందుకు మాత్రమే ,ఉన్నత పదవుల్లో ఉన్న మహిళలు తోటి మహిళల కోసం వారు చేసింది ఏమీ లేదని ఆమె పెదవి విరిచారు.ఈరోజు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మహిళలకు అన్ని చేసేసినట్టు సమస్యలు ఏవి లేనట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు.మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు..కార్యక్రమంలో ఛాన్ బేగం,శోభారాణి, మస్తని బేగం, శుభని బేగం,కసింఖాన్, పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై నిరంతర పర్యవేక్షణ




నరసాపురం, నవంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక యరమిల్లి నారాయణ మూర్తి కళాశాలలో గురువారం మెప్మా మరియు ఆస్కి సిబ్బంది ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించడంపై అధికారులు దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంచేసి బ్లీచింగ్ చేయాలని పట్టణంలోని ప్రతి వీధిలో లైట్లు వెలిగేలా మరమ్మత్తులు చేపట్టాలని ప్లాస్టిక్ నిషేధాన్ని పట్టణంలో పూర్తిస్థాయిలో అమలుచేయాలని చైర్ పర్సన్ అధికారులను ఆదేశించారు. కోవిడ్ నేపథ్యంలో ప్రజలు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించాలని తరచూ చేతులను శానిటైజ్ చేసుకోవాలని భౌతిక దూరం పాటిస్తూ తమ విధులను నిర్వహించుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఉదయ్ సింగ్,.మెప్మా.పార్వతి. వై ఎన్ కళాశాల ప్రిన్సిపల్ పి. సారధి. మెప్మా సిబ్బంది.ఆస్కి సిబ్బంది దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కారణంతో మహా పాదయాత్రలో స్వల్ప మార్పులు

కావలి, నవంబర్ 18, ప్రజా పాలన ప్రతినిధి:రాజధాని అమరావతి పరిరక్షణే ధ్యేయంగా రైతులు చేపట్టిన "మహా పాదయాత్ర" వర్షం కారణంగా గురువారం జరగలేదని టిడిపి నాయకులు తెలిపారు.నెల్లూరు జిల్లా సరిహద్దు కావలి నియోజకవర్గంలోని రాజువారి చింతలపాలెం వద్దకు శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు రావడం జరుగుతోందని ఎలాంటి విరామం లేకుండా పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు.కావున కావలి నియోజకవర్గంలో జరిగే మహా పాదయాత్రలో రైతులు, ప్రజలు,మహిళలు మరియు అఖిల పక్ష నాయకులందరూ పాల్గొని సంఘీభావం తెలపాలని చెప్పారు.మహా పాదయాత్రలో పాల్గొని భావితరాల భవిష్యత్ రాజధాని ఆకాంక్షను తెలుపగలరని ఆకాంక్షిస్తున్నారు.

## ఐటీసీ బీ నాచురల్స్ మిక్స్డ్ ఫ్రూట్ బెవరేజ్‌తో మెక్‌డొనాల్డ్స్ హ్యాపీ మీల్



కాకినాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ ఐటీసీ లిమిటెడ్‌తో మెక్‌డొనాల్డ్స్ భాగస్వామ్యం కావడం ద్వారా హ్యాపీ మీల్‌లో వైవిధ్యభరిత ఫ్రూట్ బెవరేజ్ అయిన బీ న్యాచురల్‌ను జోడించింది. బీ నాచురల్స్ మిక్స్డ్ ఫ్రూట్ బెవరేజ్ అనేది ఆరు రుచికరమైన భారతీయ పండ్ల నుంచి తయారుచేసిన నూరు శాతం ఫ్రూట్ పల్ప్, ప్యూరీ, పండ్ల రసాలు. ఇది విటమిన్ ఎ, విటమిన్ సి కలిగి ఉంటుంది. ఇందులో అదనంగా చక్కెర గానీ లేక ఇతర నిల్వ కారకాలు కానీ ఏవీ కలపలేదు. తమ సంస్థ ఆహారం మరింత ఆరోగ్యకరంగా, పోషక విలువలతో ఉండేలా ఈ బ్రాండ్ వేస్తున్న మరో ముందడుగు ఇది. ఈ కొత్త హ్యాపీ మీల్ దక్షిణ, పశ్చిమ భారతదేశ వ్యాప్తంగా ఉండే అన్ని మెక్‌డొనాల్డ్స్ రెస్టారెంట్లలో అందుబాటులో ఉంటుంది.

## జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంపై అవగాహన

బంటుమిల్లి ప్రజా ప్రతినిధి నవంబర్ 18 మండలంలోని పెదతుమ్మిడి సచివాలయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం పై అవగాహన నిర్వహించారు ఇరిగేషన్ ఏఈ నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు లో లో నాగేశ్వరరావు మాట్లాడుతూ 1985 నుండి ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఓ టి ఎస్ పద్ధతిలో 10,000 రూపాయలు కడితే వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు అందరూ తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ లబ్ధిదారులకు తెలియజేయాలని బుక్ కీపర్ లకు వాలెంటర్ లకు తెలియజేశార అదే విధముగా మునగ నర్సరీలు పెంపకంపై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఉంటే వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయానికి సంప్రదించవలసినదిగా సిసి నాగేశ్వరరావు తెలిపారు పూర్తి సమాచారాన్ని కై వైయస్సార్ క్రాంతి పథకం సిబ్బంది తెలియజేస్తారు నీ నీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి భరత్ కుమార్ వి ర్ ఆర్ వో కళ్యాణి వాల్ ఇంటర్ లో బొకే పేపర్ లు లబ్ధిదారులు పాల్గొన్నారు

## కొనకంచి ఎంపీటీసీ వైకాపా వశం



పెనుగంచిప్రోలు నవంబర్ 18 ప్రజాపాలనప్రతినిధి కొ నకంచి ఎంపీటీసీ ఎలక్షన్ లెక్కింపు ప్రక్రియగురువా రం జరిగినది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీపై అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనగాల శ్రీనివాసరా వు 604 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు,గ్రామంలో మొత్తం మీద 1973 ఓట్లు పోలైనవి దినిలో వైస్సా ర్సీ పీ అభ్యర్థికి 1264, తెలుగుదేశం అభ్యర్థికి 660,నోటా 20, కాగా చెల్లనవి 29 ఓట్ల ఉన్నవి, వీరికి ఎంపీపీ మా ర్కపూడి. గాంధీ,గ్రామసర్పంచ్ వేల్పుల.పద్మ కుమారి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వేల్పుల. రవికుమా ర్, తిరుపతమ్మ దేవస్థానం ఛైర్మన్ ఇంజం కేశవరా వు, ఆర్ బి కె ఛైర్మన్ చుంచు.బెనర్జీ, రాష్ట్ర పూసల సం ఘం డైరెక్టర్ చేని.కుమారి, జడ్పీటీసీ వుట్లా నాగమణి. వుట్ల నాగేశ్వరరావు గూడపాటి. శ్రీనివాసరావు, స య్యద్ జామియా,ఇతర నాయకులు పాల్గొని, ఘనం గా శాలువాతో సన్మానించారు శుభాకాంక్షలు తెలియ పరిచారు.

## యాజమాన్య పద్ధతులు తో రైతులను చైతన్య పరచాలి:ఎడిప




పొన్నూరు, నవంబర్18( ప్రజా పాలన ప్రతినిధి) :గ్రామ వ్యవసాయ సహాయకులు పలు రకాల పంటల యాజమాన్య పద్ధతులలో రైతులను చైతన్య పరచాలని పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సి హెచ్.తిరుమలాదేవి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాలుగు మండలాల స్థాయి పొలంబడి కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. పొన్నూరు, చుండూరు,అమ్రతలూరు,చేబ్రోలు మండలాలకు చెందిన వి ఏ ఏ లు,వి హెచ్ ఏ లు,ఎంపిఇఓ లు,ఏ ఇ ఓ లు పాల్గొన్న ఈ పొలంబడి కార్యక్రమంలో డీడీఏ ఎం.శివకుమారి వరి అపరాలు తదితర పంటల యాజమాన్య పద్ధతులను వివరించారు. మండల వ్యవసాయాధికారులు లోకేశ్వరి,సంధ్యారాణి, టెక్నికల్ అసిస్టెంట్ ఆషా తదితరులు విత్తనాలు, ఎరువులు యాజమాన్య పద్ధతులు ఆర్.బి.కె ల ప్రయోజనం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## శ్యామ్ సింగరాయ్ టీజర్ కి భారీగా వ్యూస్!




నాని హీరోగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం శ్యామ్ సింగరాయ్. ఈ చిత్రాన్ని నీహారిక ఎంటర్ టైన్మెంట్ పతాకం పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కి సాయి పల్లవి, కృతి శెట్టి, మడోన్నా సెబాస్టియన్లు లేడీ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి టీజర్ విడుదల అయ్యింది. విడుదల అయిన కొద్ది గంటల్లోనే 2 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. నాని ఈ చిత్రం లో డిఫెరెంట్ లుక్ లో కనిపిస్తున్నారు. టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉ ండటం తో సోషల్ మీడియాలో సైతం వైరల్ గా మారుతోంది. మొత్తం నాలుగు బాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. రాహుల్ రవీంద్రన్, మురళి శర్మ, అభినవ్ గోమతం లు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 24 వ తేదీన విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు మేకర్స్.

## ఇంట్రెస్టింగ్.."భీమ్లా నాయక్" పై మళ్ళీ సస్పెన్స్..?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు రానా దగ్గుబాటి లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ క్రేజీ మల్టీ స్టారర్ చిత్రం "భీమ్లా నాయక్". భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం రిలీజ్ మొన్ననే మళ్ళీ కన్ఫర్మ్ చేసుకోవడంతో అక్కడ నుంచి మళ్ళీ ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. ఓ రకంగా భీమ్లా డేట్ తోనే కీలక భేటీలు కూడా జరిగాయని టాక్ ఉంది.మరి దీనితో భీమ్లా నాయక్ రిలీజ్ కానీ ఇతర సినిమాల్లో ఏదోకటి కానీ డేట్ మార్చుకోవాల్సిందే అని ఇంకో స్టార్ట్ స్టార్ట్ అయ్యింది. కానీ ఇప్పుడు మళ్ళీ భీమ్లా నాయక్ చుట్టూతానే సస్పెన్స్ నెలకొన్నట్టు తెలుస్తుంది. మరి భీమ్లా నాయక్ కొత్త గా అనౌన్చేసిన అదే డేట్ తో వస్తుందా లేక ఓ కొత్త డేట్ కి రిలీజ్ చేస్తారా అన్నది ఆసక్తిగా మారింది.మరి దీనిపై క్లారిటీ రావాలి అంటే దీనిపై ఇంకో సాలిడ్ అప్డేట్ రావాల్సిందే. ఇక ఈ చిత్రానికి సాగర్ చంద్ర దర్శకత్వం వహిస్తుండగా త్రివిక్రమ్ మాటలు, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. అలాగే థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఆమెకు టాలీవుడ్ పై ఆసక్తి లేదా!!



ఇండస్ట్రీలో కొనసాగాలంటే వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ ఉండాలి. చిన్న సినిమాల విషయంల ఆలోచించినా స్టార్ హీరోల సినిమాల్లో ఆఫర్లు వస్తే ఆలోచన లేకుండా కమిట్ అయితేనే భవిష్యత్తు ఉంటుందనే విషయం హీరోయిన్ అమలా పాల్ కు తెలియదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు విమర్శలు చేస్తున్నారు. హీరోయిన్ గా ఆమె ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పెద్దగా ఏమీ లేవు. తమిళంలో ఒకటి రెండు సినిమాలు చేస్తున్నా అవి బజ్ ను క్రియేట్ చేయడం లో విఫలం అయ్యాయి. ఒకటి రెండు వెబ్ సిరీస్ ల్లో నటించింది మరియు బాలీవుడ్ లో కూడా ఈమె సినిమాను చేస్తుంది. ఈ సమయంలో ఈమెకు టాలీవుడ్ నుండి నాగార్జున హీరోగా నటిస్తున్న ఘోస్ట్ ఆఫర్ వచ్చిందట.టాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఘోస్ట్ సినిమాకు ఆమె నో చెప్పిందని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఘోస్ట్ సినిమాకు గాను ఏకంగా కోటి రూపాయల పారితోషికంను డిమాండ్ చేసిందట. ప్రస్తుతం స్టార్ హీరోయిన్స్ కోటి నుండి కోటిన్నర పారితోషికం అందుకుంటున్నారు. ఇలాంటి సమయంలో అమలా పాల్ తెలుగు లో నటించేందు కోటి డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని మేకర్స్ భావించారు. ఆమె ప్రస్తుత టాలీవుడ్ మార్కెట్ కేవలం 50 లక్షలు మాత్రమే. ఆ మొత్తంను ఇచ్చేందుకు ఘోస్ట్ మేకర్స్ ఓకే చెప్పారని సమాచారం. కాని ఆమె మాత్రం కోటి కావాల్సిందే అంటూ డిమాండ్ చేయడంతో ఆమె స్థానంలో మరో హీరోయిన్ ను ఎంపిక చేసినట్లుగా సమాచారం అందుతోంది.అమలా పాల్ కోటి డిమాండ్ ను చేయడం చూస్తుంటే ఆమెకు టాలీవుడ్ లో నటించే ఆసక్తి లేనట్లుగా ఉందంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. టాలీవుడ్ లో సినిమాలు చేయాలని భావిస్తే ఆమె పారితోషికం విషయంలో రాజీ పడేది. నాగార్జున వంటి స్టార్ హీరో సినిమాలో నటించేందుకు గాను ఆమెకు వచ్చిన ఆఫర్ ఈమధ్య కాలంలో ఆమెకు దక్కిన పెద్ద అవకాశం. కాని ఆ అవకాశంను కూడా ఆమె వదులుకుంది అంటే ఆమె ఆలోచన ఏంటో అర్థం అవ్వడం లేదంటున్నారు. హీరోయిన్ గా ఆమె నటించిన సినిమాలు తెలుగు లో పెద్దగా ఆడిందే లేదు.. పైగా ఆమె పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్న విషయం తెల్సిందే.. అలాంటి హీరోయిన్స్ ను తెలుగు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరు అనేది కూడా తెల్సిందే. అయినా కూడా ఆమె కోటి డిమాండ్ చేయడం వెనుక ఉద్దేశ్యం ఏంటో ఆమె చెప్పాలి.

## పుష్పక విమానం హిందీ రీమేక్ కి మంచి డిమాండ్..!




టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "పుష్పక విమానం". ఇటీవలే విడుదలై ప్రేక్షకుల నుండి మంచి ఆదరణ పొందుతుంది. అయితే మన తెలుగు సినిమాలకి హిందీ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్న సంగతి తెలిసిందే.అలా ఇప్పుడు ఈ సినిమా హిందీ రీమేక్ రైట్స్ కోసం మంచి డిమాండ్ ఏర్పడింది. బాలీవుడ్ నుంచి మూడు ప్రముఖ నిర్మాణ సంస్థలు "పుష్పక విమానం" రీమేక్ హక్కుల కోసం పోటీ పడుతున్నాయి. కొత్త తరహా కథలో కామెడీ, మిస్టరీ కలిసి ఉండటం "పుష్పక విమానం" ను యూనిక్ మూవీగా మార్చాయి. సినిమాలోని ఈ క్వాలిటీనే బాలీవుడ్ మేకర్స్ ను రీమేక్ కు పోటీ పడేలా చేస్తున్నాయి. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ సినిమాను బాగా ఎంజాయ్ చేస్తున్నారు. "పుష్పక విమానం" బాలీవుడ్ రీమేక్ గురించి ఈ మూడు ప్రతిష్టాత్మక సంస్థలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ఆ సంస్థల వివరాలు త్వరలోనే అనౌన్స్ చేస్తాం అని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అనురాగ్ పర్వతనేని తాజాగా తెలిపారు.

## బంగార్రాజులో నాగలక్ష్మి గా.. కృతి శెట్టి ఫస్ట్ లుక్ విడుదల!




అక్కినేని నాగార్జున హీరోగా కళ్యాణ్ కృష్ణ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం బంగార్రాజు. ఈ చిత్రం లో అక్కినేని నాగ చైతన్య మరియు ఉప్పెన ఫేం బ్యూటీ కృతి శెట్టి లు కూడా నటిస్తున్నారు. సోగ్గాడే చిన్ని నాయన చిత్రానికి కొనసాగింపు గా వస్తున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులని, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి కృతి శెట్టి కి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయ్యింది. ఈ చిత్రం లో కృతి శెట్టి నాగ లక్ష్మీ పాత్ర లో నటిస్తుంది. ఇందుకు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దింపేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.

## భారీ రెస్పాన్స్ తో "స్పైడర్ మ్యాన్" సరికొత్త ట్రైలర్.!




ప్రపంచ వ్యాప్తంగా కూడా మర్వెల్ కామిక్స్ కి కానీ వారి ప్రొడక్షన్ నుంచి వచ్చే సినిమాలకు కానీ ఉన్న క్రేజ్ వేరే లెవెల్లో ఉంటుంది. మరి ఇప్పుడు వారి ఫ్రాంచైజ్ నుంచి సరికొత్త ఫేజ్ ని స్టార్ట్ చేసిన యూనిట్ లేటెస్ట్ గా తమ మోస్ట్ అవైటెడ్ సినిమా "స్పైడర్ మ్యాన్ నో వే హెూమ్" నుంచి సరికొత్త ట్రైలర్ ని రిలీజ్ చేసింది. మొదటి ట్రైలర్ తోనే భారీ అంచనాలు సెట్ చేసుకున్న ఈ చిత్రం ఇప్పుడు ఈ ట్రైలర్ తో వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ని ఇంకోసారి కట్టి పడేసింది.ఎన్నో అంచనాలు నడుమ నిన్న రిలీజ్ అయ్యిన ఈ ట్రైలర్ ఇపుడు ఇండియన్ యూట్యూబ్ ట్రెండ్స్ లో కూడా ట్రెండ్ అవుతుంది. మల్టీవర్స్ కాన్సెప్ట్ తో మైండ్ బ్లోయింగ్ గా ఈ సినిమా తెరకెక్కింది. గత స్పైడర్ మ్యాన్ సిరీస్ లలో అందరి విలన్స్ తో అదిరిపోయే విజువల్స్ తో మర్వెల్ ఫ్యాన్స్ కి ట్రీట్ ఇచ్చే విధంగా డైరెక్టర్ జాన్ వాట్స్ తెరకెక్కించారు.ఇక ఈ ట్రైలర్ కి 24 గంటల్లో 31మిలియన్ కి పైగా వ్యూస్ 2 మిలియన్ కి పైగా లైక్స్ సాధించి రికార్డు సెట్ చేసింది. ఈ స్థాయి రెస్పాన్స్ అయితే లాస్ట్ టైం అవెంజర్స్ సిరీస్ కే ఉంది. అంటే ఈ లెక్కన ఈ సినిమా కోసం ఎంత క్రేజీగా ఆడియెన్స్ ఎదురు చూస్తున్నారో మనం అర్థం చేసుకోవచ్చు.భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 17న థియేటర్స్ లో రిలీజ్ కానుంది. మరి ఈ సినిమా ఓవరాల్ గా ఎంత వసూలు చేస్తుందో అన్నది చూడాలి. అలాగే ముగ్గురు స్పైడర్ మ్యాన్ లు కూడా కనిపిస్తారా లేదా అనే ప్రశ్న ఫ్యాన్స్ ని మరింత ఆసక్తిగా ఈ సినిమా కోసం ఎదురు చూసేలా చేస్తుంది.

## చిరు "గాడ్‌ఫాదర్"లో సత్యదేవ్ రీప్లేస్‌పై క్లారిటీ..!



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో మోహన్ రాజా దర్శకత్వంలో తెరకెక్కుతున్న మలయాళ చిత్రం లూసిఫర్ రీమేక్ "గాడ్ ఫాదర్" సినిమా ఒకటి. మోస్ట్ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమయ్యింది. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి తమ్ముడి పాత్రలో హీరో సత్యదేవ్ నటిస్తున్నాడన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాలో సత్యదేవ్‌కి భార్యగా నయనతార నటిస్తుందని, కానీ తన వయసుకు సత్యదేవ్ సరిపోడని, అతడిని రీప్లేస్ చేయాలని నయన్ కోరినట్టు వార్తలు వినిపించాయి. కానీ ఈ చిత్ర యూనిట్ నుంచి అందిన సమాచారం ప్రకారం సత్యదేవ్ రీప్లేస్ చేయబడ్డాడనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఖచ్చితంగా అతడు ఈ సినిమాలో భాగమవుతాడని, జనవరి నుండి చిత్ర యూనిట్‌తో కూడా జాయిన్ అవుతాడని తెలుస్తుంది.

## పుష్ప అక్కడ స్పీడ్ పెంచాల్సిందేనా.?





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ సినిమా "పుష్ప". వీరి కాంబో నుంచి వస్తున్న మొట్ట మొదటి పాన్ ఇండియన్ సినిమా ఇది కావడంతో దీనిపై మంచి అంచనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ చిత్రం రిలీజ్ కి రెడీ అవుతుండగా ఈ చిత్రం హిందీ రిలీజ్ పట్ల ఈ మధ్య కాస్త సందిగ్ధం నెలకొంది.కానీ మళ్ళీ లైన్ క్లీ అవ్వడంతో హిందీ రిలీజ్ మళ్ళీ ఫిక్స్ అయ్యింది. అయితే ఇప్పుడున్న సమయంలో హిందీ మార్కెట్ కి సంబంధించి ఈ సినిమా స్పీడ్ పెంచాల్సిందే అనిపిస్తుంది. ఇంకా సినిమా షూటింగ్ బ్యాలన్స్ ఉంది. కానీ ఇంకా ప్రమోషన్స్ స్టార్ట్ కావాల్సి ఉంది. మన దగ్గర ఎలాగో పర్లేదు కానీ బన్నీకి ప్రిస్టేజియస్ గా ఉన్న హిందీ మార్కెట్ లో మాత్రం మంచి ప్రమోషన్స్ చెయ్యక తప్పదు. కాస్త ముందే ఈ పని స్టార్ట్ చేస్తే ఈ సినిమాకి ఇంకా మంచిది మరి మేకర్స్ ఎప్పుడు ఇవన్నీ స్టార్ట్ చేస్తారో చూడాలి.

## "రాధే శ్యామ్" పై ఆసక్తికర అప్డేట్స్..!




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా దర్శకుడు రాధా కృష్ణ తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం "రాధే శ్యామ్". భారీ స్థాయి అంచనాలు ఉన్న ఈ చిత్రాన్ని మేకర్స్ వచ్చే ఏడాది రిలీజ్ కి ప్లాన్ చేస్తున్నారు. మరి ఈ క్రమంలోనే రీసెంట్ గా రిలీజ్ చేసిన టీజర్ మరియు ఫస్ట్ సాంగ్ కి కూడా భారీ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఇదిలా ఉండగా ఇప్పుడు ఈ చిత్రంపై ఇంట్రెస్టింగ్ సమాచారం తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ హిందీ వెర్షన్ కి సంబంధించి డబ్బింగ్ పనులు స్టార్ట్ చేసాడట. అలాగే సినిమా నుంచి హిందీ సింగిల్ పై కూడా ఇంట్రెస్టింగ్ టాక్ అనుకోవచ్చు. సౌత్ ఆల్బమ్ కి సంబంధించి ఒక వెర్షన్ సాంగ్ ని డిజైన్ చెయ్యగా హిందీకి మాత్రం వేరే వెర్షన్ ని రెడీ చేస్తున్నారు కావచ్చు అందుకే అది మరింత లేట్ అవుతుందని టాక్. దీనిని కూడా మేకర్స్ తొందరలోనే రిలీజ్ చెయ్యనున్నారట.

## జై భీమ్ మూవీపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ట్వీట్..!




తమిళ స్టార్ హీరో సూర్య హీరోగా టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'జై భీమ్'. అమెజాన్ ఓటీటీలో విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. న్యాయం కోసం ఓ ఆడబిడ్డ పోరాడిన విధానం ప్రతి ఒక్కరి హృదయాలను కరిగించింది. ఈ చిత్రాన్ని వీక్షించిన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హీరో సూర్య, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. అయితే తాజాగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క కూడా ట్విటర్ వేదికగా హీరో సూర్యకు ట్విటర్ వేదికగా అభినందనలు తెలియజేశారు. ఈ సినిమా ఖచ్చితంగా ఆస్కార్ బరిలో నిలిచి అవార్డు సాధిస్తుందని ఆశిస్తున్నానని, చిత్రం బృందానికి ముందస్తుగా నా అభినందనలు అని అన్నారు. అయితే సీతక్క చేసిన ట్వీట్‌కు స్పందించిన హీరో సూర్య మా చిత్ర బృందం తరఫున మీకు కృతజ్ఞతలు మేడం అని రిప్లై ఇచ్చారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com